పలాసలో నిరసన ర్యాలీ

ప్రజాపక్షాన పోరాటం అందరం కదలి రావాలి!

- మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు

మిగతా 2

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 18 మే 2026 పేజీలు : 16

కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన

ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ కారణంగా మరణించిన వారి స్మృతికి నివాళులర్పిస్తూ

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 17: ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ కారణంగా మరణించిన వారి స్మృతికి నివాళులర్పిస్తూ ప్రతి సంవత్సరం మే నెల మూడవ ఆదివారం "అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల సంస్మరణ దినోత్సవం" నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం విజయనగరం ఆర్ & బి అతిథి గృహ సముదాయం వద్ద నుండి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వరకు కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌తో మరణించిన వారికి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. జీవన రాణి మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారిపట్ల సమాజంలో వివక్ష చూపకుండా ఆదరణాభావంతో వ్యవహరించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు వారికి సమానంగా అందేలా హెచ్ఐవీ/ఎయిడ్స్ నిరోధక చట్టం-2017ను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. కె. రాణి మాట్లాడుతూ, హెచ్ఐవీ వ్యాప్తి మార్గాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, హెచ్ఐవీ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపగలరని తెలిపారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను 2026 డిసెంబర్ నాటికి చేరుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది, హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాజిటివ్ నెట్‌వర్క్, విహాన్, షేర్ ఇండియా, డాప్యూ లే, లింక్ వర్కర్లు (చైల్డ్ ఫండ్ ఇండియా), ఐసీటీసీ, ఏఆర్టీ, డీఎస్ఆర్సీ కౌన్సిలర్లు, నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

నిమ్మాడ/ శ్రీకాకుళం, మే 17 (మనసులో మాట) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12న అర్హులైన వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో సంతబొమ్మాళి తదితర మండలం ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించిన మంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 'ఎన్టీఆర్ భరోసా' కింద వితంతువులకు నెలకు రూ. 4వేలు అందిస్తున్నామని అన్నారు. త్వరలోనే అర్హత ఉన్నవారు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతీ ఒక్కరి విన్నపాన్ని సావధానంగా విన్న అనంతరం, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు - మిగతా వార్త 2లో

కూటమి ప్రభుత్వంలో పారదర్శక పాలన

ప్రజాదర్బార్‌లో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం,, మే 17(మనసులో మాట) : ప్రజా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజపతినగరం లోని తెలుగుదేశం పార్టీపార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికి పారదర్శక పాలనే అమలవుతోందని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజల నుంచి పలు సమస్యలపై వచ్చిన వినతులను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - మిగతా వార్త 2లో

రేవుపోలవరం సముద్ర తీరానికి పోటెత్తిన పర్యాటకులు

మిగతా 2

మహిళల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు కీలకం

- విశాఖపట్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ

- పినాకిల్ విమెన్స్ ఇమేజింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గైనిక్ కాన్ఫరెన్స్

- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరు

విశాఖ సిటీ..మే17(మనసులో మాట).. గైనకాలజీ వైద్య రంగంలో నూతన సాంకేతికతలు, ఆధునిక వైద్య విధానాలపై పినాకిల్ విమెన్స్ ఇమేజింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గైనిక్ కాన్ఫరెన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి గారులి,దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, నిపుణులను - మిగతా వార్త 2లో

కలెక్టరేట్‌లో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 16 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని - మిగతా వార్త 2లో

మహిళల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు కీలకం

- మొదటి పేజీ తరువాయి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, "మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి వైద్య సదస్సులు ఎంతో ఉపయోగకరమన్నారు. ఆధునిక వైద్య సాంకేతికతలను ప్రజలకు చేరువ చేయడంలో వైద్యుల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలోఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్. సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. వాణి, ప్రముఖ వైద్యులు డా. శ్రీదేవి, గైనకాలజిస్టులు, వైద్య విద్యార్థులు, ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు. కూటమి నేతలు మాజీ కార్పొరేటర్ పోలిపిల్లి జ్యోతి , యజ్ఞశ్రీ , ప్రభాకర్, రామలక్ష్మి తదితరలు హాజరయ్యారు.

కలెక్టరేట్‌లో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- మొదటి పేజీ తరువాయి జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో పారదర్శక పాలన

- మొదటి పేజీ తరువాయి స్వీకరించారు. ఈ ప్రజాదర్బార్‌లో డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రికల్ సర్వీసులు, రహదారులకు సంబంధించిన పలు అంశాలపై ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 18 గ్రీవెన్స్‌లు మంత్రికి అందాయి.

జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

- మొదటి పేజీ తరువాయి అందుబాటులో ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందేలా చూస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రజలకు భరోసా కల్పించారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందిస్తోందని, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 18 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని సంబంధిత ఉద్యోగులు వినతి పత్రం అందించారు. సాగునీటి సమస్యను పరిష్కరించాలని రైతులు వినత పత్రం ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లిఫ్ట్ ఇరిగేషన్లు ఐదేళ్లు పట్టించుకోలేదని విమర్శించారు. త్వరలో వాటన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవుపోలవరం సముద్ర తీరానికి పోటెత్తిన పర్యాటకులు

ఎస్. రాయవరం, మే17,(మనసులోమాట): వేసవి శెలవులు, ఆదివారం కావటంతోపాటు భగభగ మండుతున్న ఎండల తీవ్రత తో స్వేద తీరేందుకుగాను మండలంలోని రేవుపోలవరం సముద్ర తీరానికి పర్యాటకులు పోటెత్తారు. పిల్లలుతో కుటుంబ సమేతంగా తరలివచ్చిన పర్యాటకులు సముద్రతీరంలో సరదాగా గడుపుతూ పకృతి అందాలను ఆశ్వాదించారు. వేలాదిమందిపర్యాటకులు సుదూర ప్రాంతాలు నుండితరలివచ్చారు. తీరంలోని కొండపై నుండి సముద్ర అందాలను వీక్షించటం తో పాటు సముద్రం మధ్యలో ఉన్న జెట్టీపైనుండి సముద్ర అందాలను తిలకించారు. అనంతరం సముద్రతీరంలో స్నానాలుచేస్తూ సరదాగాగడిపారు. తీరంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెరైన్ పోలీసులు గస్తీ నిర్వహించారు.

ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా

కాశీ యాత్రికులకు అండగా నిలిచిన కంచిలి పోలీసులు - 40 మందికి తక్షణ సహాయం

పలాస,మే 17 (మనసులో మాట): కంచిలి మండలం బూరగాం సమీపంలో శనివారం అర్ధరాత్రి ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన కలకలం రేపింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాల య్యాయి. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ప్రాంతానికి చెందిన సుమారు 40 మంది యాత్రికులు కాశీ యాత్రకు వెళు తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న కంచిలి ఎస్సై పి. పారి నాయుడు తన సిబ్బందితో వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడంతో పాటు, యాత్రికులకు ఇబ్బందులు పడకుండా తాత్కాలిక వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పోలీసుల మానవత్వంతో కూడిన స్పందనపై యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు కష్టసమయంలో భరోసా కల్పించడం పోలీసుల బాధ్యతేనని అన్నారు. పోలీసులు సేవలకు పలువురు అభినందించారు.

టీ20 ట్రోఫీ విజేతలకు బహుమతి ప్రదానం

విజయనగరం మే 17 (మనసులో మాట) : స్థానిక సర్ విజ్జీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో రాష్ట్ర సాప్ చైర్మన్ అనిమి రవినాయుడు, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. విజ్జీ స్టేడియం లో నిర్వహించిన సర్ విజ్జీ టీ20 ట్రోఫీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

పలాసలో నిరసన ర్యాలీ

ప్రజాపక్షాన పోరాటం - అందరం కదలి రావాలి!

- మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు

పలాస, మే 17 (మనసులో మాట).. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, అభిమానులు మరియు ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని నిరసిస్తూ, ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు నాయకత్వంలో పలాసలో నిరసన కార్యక్రమం నిర్వహించబడుతోంది. కార్యక్రమ వివరాలు సోమవారం ఉదయం 10:00 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద, కాశీబుగ్గ నిరసన కార్యక్రమం జరుగుతుంది. అందరికీ పిలుపు: ఇంధన ధరల పెంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలు, వాహనదారులు, కార్మికులు మరియు మధ్యతరగతి కుటుంబాల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాపక్షాన పోరాడుతోంది. ఈ ప్రజా నిరసన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. ధరల పెంపును వ్యతిరేకిద్దాం! ప్రజా గళాన్ని బలంగా వినిపిద్దాం!

డిమాండ్లు పరిష్కరించకపోతే 21 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

- 19న జీవీఎంసీ కమిషనర్‌తో చర్చలు ఫలవంతం కావాలి

- మున్సిపల్ కార్మికుల డిమాండ్లపై గతంలో కుదిరిన ఒప్పందాలను అమలు చేయాలి

- కాకపోతే 21 నుండి నిరవధిక సమ్మె - జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) హెచ్చరిక

విశాఖ సిటీ.. మే 16 (మనసులో మాట).. గతంలో కార్మికుల డిమాండ్లపై కమిషనర్లు అంగీకరించిన ఒప్పందాలను నిర్దిష్ట గడువులోగా అమలు చేయకుంటే నిరవధిక సమ్మె తప్పదని జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)గౌరవ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి హెచ్చరించారు.

కొత్త జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గే ఒప్పంద మినిట్స్‌ను అమలు చేస్తారని ఆశించామని, వైసీపీ, టీడీపీ పాలకవర్గాలు కార్మికులను మోసం చేశాయని యూనియన్ నాయకులు ఆరోపించారు. కౌన్సిల్‌లో చేసిన తీర్మానాలు – నీటి సరఫరా, వెటర్నరీ, పార్కులు, రిటైర్డ్, కారుణ్య నియామకాలు, లోడర్ల వేతనాలు అమలు చేయలేదని తెలిపారు. గత ఇన్‌చార్జ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ శ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ తో మే 2న జరిగిన ఒప్పందాన్ని కూడా అమలు చేయలేదని, జీవీఎంసీ వద్ద ఉన్న కార్మికుల కష్టార్జితం హెల్త్ అలవెన్స్ బకాయిలు, విలీన కార్మికుల పి.ఎఫ్. సొమ్ము, సప్లిమెంటరీ కార్మికుల జీతాల బిల్లు, ఇన్‌కమ్ టాక్స్ సొమ్ము, 333 జీవో ఏరియర్స్ చెల్లించలేదని వారు పేర్కొన్నారు. లోడర్లు, బదిలీ, కాంట్రాక్టు, ప్యాకేజీ, డైలీ వేజ్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు, పి.ఎఫ్, ఈఎస్ఐ, సెలవులు ఇవ్వకుండా, మహానగరపాలక సంస్థ రోజూ చెత్తలో పనిచేస్తున్న వారికి కూలీగా కేవలం 450,రూపాయలు ఇచ్చి బానిసలుగా పని చేయించుకుంటోందని నాయకులు మండిపడ్డారు. వీరికి 3 నుండి 4 నెలలుగా జీతాలు చెల్లించకపోతే ఎలా బతకగలరని ప్రశ్నించారు. విలీన కార్మికులకు "మినిమం టైమ్ స్కేల్" ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా అమలు చేయలేదని, డెత్, రిటైర్డ్ కార్మికుల బిడ్డలకు ముందుగా ఉపాధి కల్పించకుండా బయటి వ్యక్తులను తీసుకోవడం వల్ల పోస్టులు అమ్ముకుంటున్నారని కమిషనర్ గారికి ఫిర్యాదు చేశామని తెలిపారు. అవినీతి జరిగిందని ఇప్పుడు కమిషనర్ చర్యలకు ఆదేశాలు ఇవ్వడం అంటే "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా" ఉందన్నారు. ఇప్పటికైనా నిరవధిక సమ్మె నివారణకు కమిషనర్ గతంలో అంగీకరించిన డిమాండ్లను నిర్దిష్ట కాల పరిమితిలో అమలుకు చర్యలు తీసుకోవాలని, లేనిచో ఈనెల 21 తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళతామని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. ప్రెస్ మీట్‌లో అధ్యక్షుడు టి. నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకుటి రాజు, వర్కింగ్ జనరల్ సెక్రటరీ ఎం.వి. ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. అప్పారావు, ఉపాధ్యక్షులు నాయుడు, నీటి సరఫరా నాయకుడు కే. వెంకట్రావు, యూజీడీ నుండి ఆదినారాయణ, శ్రావణ్ పాల్గొన్నారు.

1/70 చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులు

- గిరిజన యువకుడు చంద్రశేఖర్ ఆరోపణ - జాయింట్ కలెక్టర్ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్న వైనం

గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై 'స్పందన'లో ఫిర్యాదు చేసినా స్పందన కరువు

కొయ్యూరు, మే 16 (మనసులో మాట): మండలంలోని రత్నంపేట గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా, గిరిజన రక్షణ చట్టాలను కాలరాస్తూ గిరిజనేతరులు గ్రామకంఠం భూమిలో పక్కా గృహాలు నిర్మిస్తున్నారని ఆ గ్రామ గిరిజన యువకుడు పాటి చంద్రశేఖర్ ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలపై తాను 'స్పందన' కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. హిల్ ఏరియాస్ రెగ్యులేషన్ 1/70 చట్టానికి పూర్తి వ్యతిరేకంగా గిరిజనేతరులు పక్కా గృహాలు నిర్మిస్తుంటే, బాధ్యత గల అధికారులు మాత్రం వారికి పక్షపాతంగా వ్యవహరించడం దారుణమని ఆయన మండిపడ్డారు.

తహశీల్దార్ తీరుపై విస్మయం:

తాను చేసిన ఫిర్యాదుపై విచారణ నిమిత్తం ఈ నెల 13వ తేదీన రత్నంపేట గ్రామానికి వచ్చిన కొయ్యూరు తహశీల్దార్ పూర్తి విరుద్ధంగా, గిరిజనేతరులకు అనుకూలంగా వ్యవహరించారని చంద్రశేఖర్ ఆరోపించారు. "1/70 చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు పక్కా గృహాలు నిర్మించడానికి వీలుంటుందా? వారికి అటువంటి హక్కులు ఉన్నాయా? అని నేను ప్రశ్నించగా... 'అక్కడ ఇళ్లు కట్టకూడదని ఏమైనా ప్రూఫ్‌లు ఉన్నాయా?' అని తహశీల్దార్ నన్నే తిరిగి ప్రశ్నించడం విచారకరం. చట్టం అమల్లో ఉన్నప్పటికీ, పాత ఇళ్లు తొలగించి కొత్తగా ఇళ్లు నిర్మించుకోవచ్చని ఆయన చెప్పడం చూస్తుంటే గిరిజనేతరులకు అధికారులు ఎంతగా కొమ్ముకాస్తున్నారో అర్థమవుతోంది అని పాటి చంద్రశేఖర్ అన్నారు.

జేసీ ఆదేశాలకూ బేఖాతరు:

స్వయంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలను కూడా ఇక్కడి అధికారులు బేఖాతరు చేస్తున్నారని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. వివాదాస్పద స్థలంలో హెచ్చరిక బోర్డులు పెట్టించినప్పటికీ, వాటిని లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై అధికారులు ఇదే రకమైన ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తే, రానున్న రోజుల్లో అధికార యంత్రాంగమే 1/70 చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చంద్రశేఖర్ హెచ్చరించారు. గిరిజనులకు వెన్నెముక లాంటి 1/70 చట్టం మనుగడ సాగించాలంటే గిరిజన ప్రజలందరూ త్వరగా తేరుకుని, ఈ అన్యాయాలపై ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా వాలీబాల్ శిక్షణ ప్రారంభం

విజయనగరం, మే 17 (మనసులో మాట) : స్థానిక 29వ డివిజన్ శ్రీమహాలక్ష్మీనగర్‌లో చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌషిక్, మాజీ డిప్యూటీ మేయర్, వైసీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కోలగట్ల శ్రావణి ముఖ్య అతిథులుగా విచ్చేసి, చిన్నారులను అభినందిస్తూ వారిలో నూతనోత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో భగవాన్ దాస్ , ఫణి రాజశేఖర్, కృష్ణా రెడ్డి , హెచ్.వి. సత్యనారాయణ, గురవారెడ్డి పాల్గొని ప్రసంగించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఇటువంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం కోచ్ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. చిన్నారుల్లో క్రీడల పట్ల ఆసక్తిని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో ప్రారంభమైన ఈ వాలీబాల్ ట్రైనింగ్ కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. క్రీడల్లో రాణించాలనుకునే చిన్నారులకు ఇదొక సువర్ణావకాశంగా కొనియాడారు.

బీపీపై అవగాహన

విజయనగరం, మే 17 (మనసులో మాట) : ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక అంజనిపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో రక్తపోటు (బీపీ) పై అవగాహన కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు సిహెచ్. రమణ అధ్యక్షతన 42వ డివిజన్ కామాక్షి నగర్, అయ్యన్నపేట చెరువు ప్రక్కనున్న మున్సిపల్ కార్పొరేషన్ నడక మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ రమణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతీ ఒక్కరు తరుచుగా బి.పి, షుగర్ పరీక్షలను చేసుకోవాలని, ఆహార నియమాలను పాటించాలని కోరారు. ప్రజలంతా ఉప్పు వాడకాన్ని తగ్గించుకొని బిపిను నియంత్రణలో ఉంచుకోవాలని, ఉదయాన్నే నడుస్తూ, వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. మనం బాగుంటే సమాజం బాగుంటుందనే సూత్రాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి కోట్ల ఈశ్వరరావు, క్లబ్ ఉపాధ్యక్షులు పెనుమత్స అప్పలరాజు, క్లబ్ పెద్దలు జి.సూర్యప్రకాశరావు, ఎం.దేవి ప్రసాద్ మాస్టారు, కోట్ల సత్యనారాయణ, సత్యారావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పార్వతీపురం /సాలూరు మనసులోమాట జిల్లా ప్రతినిధి , మే 17: పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పాచిపెంట మండలం కొనవలస గ్రామానికి చెందిన గుణపు సూర్యనారాయణకు రూ.55,934 విలువైన చెక్కును రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పౌరునికి అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందినందుకు లబ్ధిదారులు మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి టౌన్, ఏప్రిల్ 17, మనసులో మాట, 33/11 కేవీ పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ పురుషోత్తపురం సంబంధించి లైన్ నిర్వహణపనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం ఈనెల 18వ తేదీన అనగా సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పురుషోత్తపురం, పోతిరెడ్డిపాలెం, రుక్మిణీపురం, రేగుపాలెం, రాంభద్రపురం, వెంకనాయుడుపాలెం, నాయనమ్మపాలెం, లైన్ కొత్తూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మజ్జిగ వితరణ కేంద్రం ప్రారంభం

విజయనగరం, మే 17 (మనసులో మాట) : స్థానిక కన్యకపరమేశ్వరి ఆలయ ప్రాంతంలో ఎం.ఆర్. హై స్కూల్ పూర్వ విద్యార్థులు మజ్జిగ వితరణ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. పర్యావరణ హితాన్ని కోరిన వీరంతా ఏక వినియోగ ప్లాస్టిక్ గ్లాసులలో కాకుండా స్టీల్ గ్లాసులలో మాత్రమే మజ్జిగను అందిస్తున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా చేపడుతున్నామన్నారు. అయితే ఈ సంవత్సరం ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్టీలు గ్లాసుల్లో మజ్జిగను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ తరహా విధానాన్ని పాటించినట్లయితే ప్లాస్టిక్ వినియోగంలో కొంత మార్పు వస్తుందన్నారు. రానున్న రోజుల్లో తమ సంఘం మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాల జ్యోతి బాబు చౌదరి, ఎం.కోటి, గ్రంధి శంకర్రావు, కె.మురళి శ్రీనివాస్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళలకు షైన్ అవగాహన సదస్సు

మహిళా స్వయం సహాయక సంఘాలు, పారిశ్రామికవేత్తల సాధికారతకై ప్రత్యేక కార్యక్రమం

పార్వతీపురం మనసులో మాట, మే 17: మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా పారిశ్రామికవేత్తల నైపుణ్యాభివృద్ధి, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నేడు జిల్లా కేంద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సు జరగనుంది. శ్రీ గౌరి మహిళా వినియోగదారుల సంక్షేమ సంఘం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సంయుక్తంగా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో 'షైన్' (షైన్ – స్టాండర్డ్స్ హెల్ప్ ఇన్ఫోర్మ్ & నర్చర్ ఎంపవర్డ్ విమెన్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. సాయంత్రం 4గంటలకు జిల్లా కలెక్టరేట్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి హాజరుకానున్నారు. ప్రత్యేక అతిథిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్ టి. అర్జున్ విచ్చేసి మహిళలకు విలువైన సూచనలు చేయనున్నారు. అతిథులుగా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు ఆర్ వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, మరియు జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత తదితరులు పాల్గొంటారు. బిస్ సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు, అధికారులు ఈ సదస్సులో లెక్చరర్లుగా వ్యవహరిస్తారు. నిత్యజీవితంలో, వ్యాపారాలలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలపై అవగాహన., బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సర్టిఫికేషన్ ప్రక్రియ, వినియోగదారుల కోసం రూపొందించిన 'బిస్ కేర్ యాప్ ', బంగారంపై హాల్‌మార్క్ ముద్ర, వస్తువులపై ఐసిఐ మార్క్, ఆహార పదార్థాలపై లైసెన్స్ ప్రాధాన్యతను వివరించడం. అలాగే అగర్బత్తి తయారీ, తేనెటీగల పెంపకం వంటి కుటీర పరిశ్రమల లైసెన్సింగ్ విధానం, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ.

నాణ్యత పట్ల అవగాహన, వినియోగదారుల రక్షణ మరియు జీవనోపాధి అవకాశాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పల్లెంపాటి లావణ్య దీప్తి (జనరల్ సెక్రటరీ, రీసోర్స్ పర్సన్), పి. నాగమణి (ప్రెసిడెంట్) తెలిపారు. జిల్లాలోని మహిళా పారిశ్రామికవేత్తలు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సామాజిక బాధ్యతతోనే మహానాడుని కుదించడం జరిగింది

- పల్లా శ్రీనివాసరావు

గాజువాక (మనసులోమాట)మే 17.. తెలుగుదేశం పార్టీ నిర్వహించే ఎంతో ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమాన్ని ఈసారి వినూత్నంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంరక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మన దేశ ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ రాష్ట్ర టీడీపీ కార్యవర్గంలో రెండోసారి నిర్వహణ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పుచ్చా విజయ్‌కుమార్ కు అభినందనలు తెలిపి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహానాడు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో దేశంలో నెలకొన్న ఇంధన సంక్షోభం వల్ల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఒక సామాజిక బాధ్యతగా ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో పెట్టుకుని ఆధునిక సాంకేతిక వినియోగాన్ని సద్వినియోగపరిచే విధంగా హైబ్రిడ్ విధానంలో ఈ మహానాడు ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నెల్లూరులో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో మహానాడు కోసం ఇప్పటికే భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినప్పటికీ, కార్యకర్తల భాగస్వామ్యాన్ని తగ్గించకుండా రాష్ట్రవ్యాప్తంగా 1848 క్లస్టర్లలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం నుంచి జరిగే మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంగా ఈ ఎల్ఈడీల ద్వారా కార్యకర్తలు వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహానాడులో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, అభివృద్ధి దిశ, యువతకు అవకాశాలు, రాష్ట్ర పునర్నిర్మాణం వంటి ముఖ్య అంశాలపై చర్చించడం జరుగుతొందన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచనల మేరకు యువతకు పెద్దపీట వేస్తూ పార్టీ నిర్మాణంలో 40 శాతం వరకు యువ నాయకత్వానికి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువతకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ భవిష్యత్ రాజకీయాలకు టీడీపీ మరింత సన్నద్ధమవుతోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై 18న కలెక్టరేట్లో వినతి

- ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు

పాలకొండ, మే17,మనసులో మాట: పాలకొండఆర్. టి. సి బస్సు డిపో వద్ద,17.5.26, ఆది వారము రెండవ రోజు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సమస్య లుపై ధర్నా చేస్తున్న, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు. ఈ కార్యక్రమం లో జోనల్ సెక్రటరీ భాసురు కృష్ణ మూర్తి, మాట్లాడు తు ,(1) ప్రజా రవాణా ప్రభుత్వ ఆధీనంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, (2)ఆర్టీసీ విలువైన ఆస్తులను ప్రైవేటు ఆపరేటర్లకు కట్టబెట్టే ఆలోచన విరమించుకోవాలని. (3) విద్యుత్ బస్సు ఆపరేటర్ల కోసం డిపోలను కాళీ చేయించే విధానం మానుకోవాలని.(4) ఇంకా స్త్రీ–శక్తి పథకం విజయవంతం కావాలంటే తక్షణమే 3000 కొత్త బస్సులు కొని వెయ్యాలని. (5) ఆర్టీసీ లో ఉన్న అన్ని ఖాళీల ఉద్యోగలు భర్తీ చేయాలని. (6) జీవో నెంబర్ 88 ని రద్దు చేయాలని. (7)పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆసరాగా ఉన్న ఆర్టీసీని కాపాడుకోవాలని. (8) సర్కులర్ నెంబర్ 1 / 2019 ని పూర్తిస్థాయిలో అప్పటి తెలుగుదేశం, ప్రభుత్వం ఇచ్చినది అమలు చేయాలని. (9) మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా గ్యారేజీ సిబ్బందికి మంచి శిక్షణలో ఇస్తూ, పవర్ టూల్స్ మరియు నాణ్యమైనటువంటి మెటీరియల్ సప్లై చేయాలని. (10) ఆర్టీసీ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆఫ్కాస్ ద్వారా జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని. (11) సిబ్బందిపై దాడులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని. (12), 11వ పిఆర్సి అరియర్స్ పెండింగ్లో ఉన్న డి ఏ అరియర్స్ వెంటనే ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాలని. (13) కొత్త డిఏలు, వెంటనే ప్రకటించాలి, 12వ పిఆర్సి కమిషన్ను నియమించాలి. (14) టిమ్స్, డామేజ్ లపై చేస్తున్న రికవరీ వెంటనే నిలుపుదల చేయాలి కాలం చెల్లిన పాత టిమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ తక్షణమే అందించాలి.(15) అన్ని వర్క్ షాప్ లో నెలవారి మూవింగ్ యావరేజ్ టిఆర్ఎస్ మాదిరిగా ఇవ్వాలి పెండింగ్ ఉన్న మూవింగ్ యావరేజ్ ను చెల్లించాలి.(16), గెలవలో నుండి పెండింగ్లో ఉన్న నైట్ ఆల్టోరియర్స్ తక్షణమే ఇప్పించాలి. (17), అన్ని జిల్లా కేంద్రాల్లో ఆర్టీసీ ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలి. (18) కాలం చెల్లిన బస్సులు బ్రేక్ డౌన్ కు గ్యారేజీ ఉద్యోగులను బాధ్యులు చేస్తూ ఇచ్చే పనిష్మెంట్ల విధానాన్ని రద్దు చేయాలి. (19) ఈ హెచ్ ఎస్, ద్వారా సరైన వైద్య సౌకర్యాలు అందనందున పాత రిఫరల్ విధానంలో వైద్య సేవలు ఆర్టీసీ ఉద్యోగులకు అందించాలి. (20) ఈపీఎస్ నుండి సిపిఎస్ పెట్టుకున్న, ఆర్టీసీ ఉద్యోగుల పిఎఫ్ అకౌంట్ లో ఉన్న డబ్బులను వెంటనే చెల్లించాలి. (21) ఏలూరు డిపో రాజంపేట డిపోలో ఉన్న పెట్రోల్ బంకుల నిర్వహణలో జరిగిన పొరపాట్లు వలన అన్యాయంగా సస్పెండ్ చేసిన వారికి తక్షణమే విధులకు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించడం జరిగినదని, రేపు 18/5/26, సోమవారం రాష్ట్రం మొత్తం అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద వినతిపత్రాలు సమర్పించుటకు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యం ధర్నా కార్యక్రమంలో ఉద్యోగస్తులకు జోనల్ సెక్రెటరీ బి.కే.మూర్తి పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు ఎస్.ఎన్. రాజు, నారాయణ, డెలీగేటూ, జి. వి . బాబు,డిపో నాయకులు సాగర్, వి.వి, రమణ, బి. ఆర్.కుమార్, కుమార్, అలిబేగ్, వి. ఆర్ నాయుడు, కె. వి.రమణ, ఇర్రి శంకర్రావు వై. లక్ష్మణ రావు, కుమారి, బి. ఎస్.కుమారి, లక్ష్మి, డి. కె.రావు, ఆర్. యు. ఎం.రావు, శీను, అప్పారావు, ఐ రమణ, భారీ ఎత్తులో ఉద్యోగస్తులు పాల్గొని నిరసన తెలియజేసారు.

ఘనంగా యాత పాలెం గ్రామ దేవత భూలోక మాంబ అమ్మవారి పండగ

గాజువాక (మనసులోమాట)మే 17.. భూలోకమాంబ అమ్మవారి పండగ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి భూలోకమాంబ అమ్మవారి పండగ మహోత్సవ కార్యక్రమానికి తన వంతు సహకారంగా దల్లి గోవిందరెడ్డి 50,116 రూపాయలు విరాళంగా అందచేశారు. గాజువాక నియోజకవర్గం 64వ వార్డు యాతపాలెం గ్రామదేవత భూలోకమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్ గల్లి గోవింద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఈత పాలెం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ, జనసైనికులు, కూటమి నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారి ఊరేగింపు, పరస, పలు సంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ జరిగాయి.

ఎస్ఏపీపి చైర్మెన్ కు ఘన స్వాగతం

గాజువాక (మనసులోమాట)మే 17.. కువైట్ పర్యటన ముగించుకొని విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ శాప్ (ఎస్ ఏ ఏ పి) చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లిఅనిమిని రవి నాయుడుకి ఘన స్వాగతం పలికిన శాప్ బోర్డ్ డైరెక్టర్లు బుచ్చి రాజు, రమేష్ , ఆంధ్రప్రదేశ్ బ్యూటిఫికేషన్ మరియు గ్రీనరీ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు మరియు రాష్ట్ర తెలుగుయువత నాయకులు డ్రీమ్స్ నాయుడు, గాజువాక నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు, కోరాడ శ్రీను, 75వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు, సీర వెంకటేష్, జిల్లా ఎస్ ఏ ఏ పి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూలోక మాంబకు పూజలు

గాజువాక (మనసులోమాట)మే 17.. 64వ వార్డు యాతపాలెంలో భూలోకమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు చేసారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి , 64వ వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను , 75వ వార్డు అధ్యక్షులు గొందేసి శ్రీనివాస రెడ్డి (బుజ్జి), సంపంగి ఈశ్వర్ రావు, అన్నవరం, ఆలయ, గ్రామాకమిటీ పాల్గొన్నారు.

జనగణన సర్వేను పరిశీలించిన ఇన్చార్జ్ ఎంపీడీవో రాములమ్మ

గంట్యాడ, మే 17 (మనసులో మాట) : గంట్యాడ మండల పరిధిలో ఉన్న లక్కీడాం, మురపాక గ్రామాలలో జనగణన 2027 ఇండ్ల జాబితా సర్వేను ఆదివారం ఇన్చార్జ్ ఎంపీడీవో రాములమ్మ పరిశీలించారు. ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి జనగణన సర్వేను నిర్వహిస్తున్న తీరును ఇన్చార్జ్ ఎంపీడీవో రాములమ్మ పరిశీలించారు. కుటుంబ సభ్యులతో పాటు తదితర వివరాలను ఎన్యుమరేటర్లు యాప్ లో అప్లోడ్ చేస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు కు ఇన్చార్జ్ ఎంపీడీవో రాములమ్మ పలు సూచనలు ఇచ్చారు. జనగణన ఇండ్ల జాబితా సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్కిడం జనగణన సూపర్వైజర్ సాయి గోపాల్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

నిరంతర కృషితో అత్యున్నత శిఖరాలు : డిఇఓ

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 17: విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే నిరంతర కృషి అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రతీ విద్యార్థి దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ విల్లూరి మాణిక్యం నాయుడు అన్నారు. భీశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆధ్వర్యంలో ఆదివారం బి.ఎన్.ఆర్ ఆశ్రమం (అన్నదాన క్షేత్రం)లో నిర్వహించిన జామి మండలం పది ప్రతిభావంతుల పురస్కార సభకి డిఇఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పెను మార్పులు వేగంగా చోటు చేసుకుంటున్నాయని, యువత వాటిని అందిపుచ్చుకోవడం కోసం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆణిముత్యం లాంటి పిల్లలను గురువులు తయారు చేస్తున్నారని, ఈ విజయం వారికి అంకితం చేస్తున్నామని, తల్లితండ్రులు అదే స్థాయిలో సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆర్టికల్చరల్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫసర్, సర్వశిక్షణ పూర్వపు ఎపీసీ డాక్టర్ ఎ. రామారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా లో కస్తూరిబా (కె.జి.బి.వి) స్కూల్స్ పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాయని, రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాల్లో ఒక స్థానం సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. పట్టణాల్లోని విద్యార్థులకంటే గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పట్టుదలతో చదువుతున్నారని, తల్లితండ్రులకు అండగా ఉండాలనే కోరిక వారికి బలంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థులు మరిన్ని విజయాలు అందుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగంలోని విద్యావ్యవస్థలో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. మండలంలోని జామి, విజినిగిరి, అలమండ, లొట్లపల్లి, సీతానగరం, కుమరాం హైస్కూల్, కుమారాం కె.జి.బి.వి. లోని పది పరీక్షల్లో పాఠశాల స్థాయిలో మంచి మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భీశెట్టి ఫౌండేషన్ పురస్కారంతో సత్కరించారు. ఈ సమావేశంలో విశ్రాంత చీఫ్ బ్యాంకు అధికారి పిడకల ప్రభాకరరావు, విశ్రాంత నేవి అధికారి రొంగలి ఎర్నాయుడు, హెడ్ మాస్టర్ వి.వి. నరసింగరావు, సత్యసాయి దివ్యామృతం ప్రతినిధి రామ్మూర్తి, పీస్ సంస్థ అధ్యక్షులు సుధారాణి, భీశెట్టి అదిబాబు, మట్టా జనార్దన్ మండల విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కుల అమలుకు కేంద్ర జోక్యం కోరిన ఏపీఆర్ఎం ఏజిఎస్ నేతలు

- 100% రిజర్వేషన్ అమలు, పీఎం జన్మన్ బకాయిల విడుదల, హైడ్రో ప్రాజెక్టుల రద్దుకు డిమాండ్



పాడేరు రూరల్ మే 17 మనసులో మాట.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనలు, భూమివనరుల సమస్యలు, ఉపాధి రక్షణ అంశాలపై ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం నేతలు కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రి జువల్ ఒరామ్‌ను కలిసి విస్తృత వినతిపత్రం సమర్పించారు.

ఏ ఏ ఆర్ ఎం నేషనల్ చైర్మన్ జితేంద్ర చౌదరి, జాతీయ ఉపాధ్యక్షురాలు బృందా కారత్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ నాయకత్వంలోని ప్రతినిధి బృందం మంత్రి అధికారిక నివాసంలో ఆదివారం సమావేశమైందని ఈ సందర్భంగా ఏ ఏ ఆర్ ఎం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పలనరస, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేంద్ర పాల్గొనడం జరిగిందని మీడియా ద్వారా వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 5వ షెడ్యూల్ హక్కులు, భూమి రక్షణ చట్టాలు, ఉద్యోగ రిజర్వేషన్లు సమర్థంగా అమలు కావాలంటే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. 5వ షెడ్యూల్ క్లాజ్-2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ నంబర్3కు ప్రత్యామ్నాయ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. గ్రామ సభ అనుమతి లేకుండా మంజూరు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలని, ఏలూరు జిల్లా ఇరుమూరు ప్రాంతంలో అదానీ కంపెనీకి కేటాయించిన ఆయుధాల కర్మాగారాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. నాన్-షెడ్యూల్డ్ ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో చేర్చాలని కోరారు.

పీఎం జన్మన్ పథకం కింద యూనిట్ ఖర్చును రూ.10 లక్షలకు పెంచి, లబ్ధిదారులకు బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాతృభాషా వాలంటీర్లు, ఈ ఎం ఆర్ ఎస్ గెస్ట్ ఫ్యాకల్టీలను రెగ్యులరైజ్ చేసి జీతాలు పెంచాలని కోరారు.

అనంతరం ఆంధ్రతెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో నేతలు మాట్లాడుతూ ఆదివాసీల భూములు, అడవులు కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కాశీబాబుకు అభినందన

మునగపాక, మే 17, మనసులో మాట.. అనకాపల్లి జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా ఆడారి కాశిబాబును నియమిస్తూ కేంద్ర వైసీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. గ్రామంలో, మండలంలో వైసీపీని ప్రజలలోనికి విస్తృతంగా తీసుకువెళ్లి, పార్టీకి ఎనలేని సేవలు అందించిన మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన ఆడారి కాశిబాబును జిల్లా వైసీపీ నియమించడం పట్ల పలువురు అభినందనలు అధికార ప్రతినిధిగా తెలిపారు. ఈ సందర్భంగా ఆడారి కాశిబాబు మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుకూలంగా పనిచేస్తూ ఆయనను 2029లో ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో వైసీపీ బలపరిచిన అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆశీస్సులతో తనకీ పదవి దక్కడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాశీబాబుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ మొదకొండమ్మ అమ్మవారి రాష్ట్ర గిరిజన జాతర మహోత్సవాలు ప్రారంభం

- అమ్మవారి ఉత్సవ విగ్రహం పాదాలు ఘట్టాలు ఊరేగింపులో పాల్గొన్న జిల్లా ఐపిఎస్ లు
- మొదటి రోజు ఊరేగింపులో భారీగా తరలి వచ్చిన భక్తులు జనసంద్రం

పాడేరు రూరల్, మే 17 మనసులో మాట.. శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ అమ్మవారి రాష్ట్ర గిరిజన జాతర మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా అమ్మవారి ఆలయం నుండి శతకం పట్టు వరకు అమ్మవారి ఉత్సవ విగ్రహం, పవిత్ర పాదాలు, ఘటాలను ప్రత్యేక పూజల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. డప్పులు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలు, మంగళ వాయిద్యాల మధ్య సాగిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ నిషాంతి.టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ మత్సరాస విశ్వేశ్వర్ రాజు, మాజీ శాసన సభ్యురాలు, ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు గిడ్డి ఈశ్వరి జాతర ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు.

జాతరలో కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత భారీగా పాల్గొన్నారు. భక్తులు ఘటాలను మోసుకుంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మొదటి రోజు నుంచే వేలాది మంది భక్తులు తరలిరావడంతో జాతర ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది.

40 మంది నేత్ర శస్త్ర చికిత్సలు కోసం తరలింపు

కురుపాం మే17 (మనసులో మాట).. ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని పార్వతీపురం నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి కోరారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విశాఖ శంకర్ ఫౌండేషన్ సహకారంతో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సౌజన్యంతో పెద మేరంగి తిరుమల సాయి హైస్కూల్ వద్ద ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరశీ జరిగింది. కురుపాం, గుమ్మ లక్ష్మీపురం,కొమరాడ మశీదలాల నుంచి వచ్చిన 110 మందికి కంటి పరీక్షలు చేసిన నేత్ర వైద్య పరీక్షలలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) ఉన్న 30 మందిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. సోమవారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా సూర్య కౌశిక్ తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్య క్రమంలో క్యాంపు మేనేజర్ వెంకటరమణ మరియు ఆసుపత్రి సిబ్బంది, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ సాహిత్య తెలుగు మహాసభలు కు గంటా రామకృష్ణ కు ఆహ్వానం

పార్వతీపురం మనసులో మాట, మే, 17 : రాజమహేంద్రవరం లో జూన్ 6,7వ తేదీలలో గ్లోబల్ యూనివర్సిటీ నందు చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యం తో అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక నిర్వహించబడుతున్న 7 వ ప్రపంచ సాహిత్య తెలుగు మహాసభలలో పాల్గొనడానికి పార్వతీపురం మన్యం జిల్లా నర్సిపురం గ్రామానికి చెందిన కవి,రచయిత గంటా రామకృష్ణ కి ఆహ్వానం అందింది.గత రెండు దశాబ్దాలుగా కవిగా,రచయిత గా...తెలుగు సాహిత్యరంగంలో కృషి చేస్తున్నారు.తెలుగు వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రతిష్టాత్మకంగా చాటి చెప్పాలనే మహత్తర సంకల్పం తో ఈ ప్రపంచ తెలుగుమహసభలు నిర్వహించబడుతున్నాయి. ఈ మహాసభలకు దేశ,విదేశాలు నుండి ప్రముఖ కవులు, రచయితలు, సాహిత్య వేత్తలు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొనున్నారు.. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాకుచెందిన పలువురు కవులు,రచయితలు, సాహిత్య అభిమానులు అభినందనలు అందించారు.

విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

- నేడు పారది సబ్ స్టేషన్ పరిది గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం

బొబ్బిలి (మనసు లో మాట) మే 17: బొబ్బిలి డివిజన్ పరిధిలో 33కే. వి. పారాధి సబ్ స్టేషన్ నుండి వచ్చే 11కే. వి. మెట్టవలస, నారాయప్పవలస, మరియు పారాది ఫీడర్ లు, నేడు అనగా సోమ వారం 18-05-26 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆర్. డి. ఎస్. ఎస్. లైన్ (24 గంటల సరఫరా లైన్ ఏర్పాటు కొరకు) యొక్క కొత్తగా సబ్ స్టేషన్ లో బస్ ఎక్స్టెన్షన్ చేయు పనులు చేయుటకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అందవలన పారాది , మెట్టవలస, కొత్త పెంట, నారాయణప్పవలస ,జి. ఎస్. ఆర్.పురం గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతాలలో వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ బి. రఘు కోరారు.

గుర్ల వద్ద పట్టపగలే చైన్ స్నాచింగ్

- బైక్‌పై వచ్చిన దుండగులు మహిళ మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసు లాక్కొని పరార్

చీపురుపల్లి,(గుర్ల)మే 17: గుర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలే చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గుర్ల శివాలయం సమీపంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. వివరాల్లోకి వెళితేడ కెల్ల గ్రామానికి చెందిన రమేష్ తన తల్లిని వైద్య చికిత్స కోసం విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వస్తున్నాడు. ఈ సమయంలో తన తల్లికి సహాయంగా వచ్చిన సోదరి సునీత కూడా బైక్ వెనుక కూర్చొని ఉన్నారు. వారు విజయనగరం నుంచి గుర్ల వైపు వస్తుండగా, శివాలయం సమీపంలో వెనక నుంచి పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు సునీత మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని వేగంగా పరారయ్యారు.

ప్రధాన రహదారిపై పట్టపగలే జరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు గుర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దుండగులు బైక్‌కు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించడంతో పాటు ముఖాలకు మాస్కులు ధరించి ఉన్నట్లు సమాచారం. పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

మోదకొండమ్మ ఉత్సవాల్లో రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం

పాడేరు రూరల్, మే 17 మనసులో మాట: పాడేరులో జరుగుతున్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు టీ. నిశాంతి, జాయింట్ కలెక్టర్, రెడ్ క్రాస్ చైర్మన్ తిరుమని శ్రీపూజ ఆదేశాల మేరకు కాలేజీ గ్రౌండ్ సమీపంలోని మెడికల్ స్టాల్ వద్ద ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతర తొలి రోజున భక్తులు, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొని ఐదు యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. వైద్య సిబ్బంది ముందుగా రక్తదాతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సురక్షితంగా రక్త సేకరణ చేపట్టారు. "జాతరలో భక్తితో పాటు సేవాభావం కూడా అవసరం" అని రెడ్ క్రాస్ నిర్వాహకులు తెలిపారు. మిగిలిన రెండు రోజుల పాటు కూడా రక్తదాన శిబిరం కొనసాగుతుందని, యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సేకరించిన రక్తాన్ని పాడేరు, అరకు ప్రాంతాల్లో అత్యవసర వైద్య అవసరాలకు వినియోగించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, రేఖ, మనోజ్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీ శంకరరావు, కోశాధికారి సూర్యరావు, సభ్యులు ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం, జయలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోదమాంబ పండగ

చీడికాడ, మే 17, (మనసులో మాట).. గ్రామ దేవత మోదమాంబ అమ్మవారి పండుగ ఘనంగా జరిగింది చీడికాడ కేంద్రంలో ఆదివారం బొడ్డు వారి కుటుంబీకుల ఆధ్వర్యంలో మోదమాంబ అమ్మవారి పండగ ఘనంగా అతి వైభవంగా జరిగింది ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో భక్తుల పూజలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం గుడి వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది ఈ అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పందెంలు జరిగాయి అనంతరం మండల కేంద్రంలో చావిడి వద్ద మండల స్థాయి కోలాటం పోటీలు నిర్వహించారు అనంతరం బండ్ల పోటీలలో అలాగే కోలాటం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు బొడ్డు అప్పలనాయుడు ,మహాలక్ష్మి నాయుడు రామకృష్ణ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఎర్ర అప్పారావు, ఎర్ర వెంకటరావు (లాయర్) గండి ముసలి నాయుడు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'కు సీఎం చంద్రబాబే స్ఫూర్తి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, మే 17 (మనసులో మాట): 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' సాధనలో ప్రతి ఒక్కరూ సీఎం చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి కొండపల్లి సూచించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ... రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీల్లో రూ. 1300 కోట్లతో లక్ష టన్నుల చెత్తను ప్రాసెస్ చేశామని, ఇప్పుడు సీఎం గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. చెత్త నిర్వహణలో ప్రజలు సామాజిక బాధ్యతతో అధికారులకు సహకరిస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఇటీవల మంత్రుల సింగపూర్ పర్యటనను ఉదహరిస్తూ.. అక్కడ 20 లక్షల మంది ప్రజలు స్వచ్ఛందంగా పోలీసింగ్ చేస్తున్నారని, ఇక్కడ కూడా ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చినప్పుడే అద్భుతమైన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన పిలుపునిచ్చారు. దీనికి అనుగుణంగా ఇప్పటికే గజపతినగరం, పురిటిపెంట మేజర్ పంచాయతీల్లో స్థానిక అధికారులు వీధుల్లోకి వెళ్లి ప్రజలకు తడి, పొడి చెత్తలను ఏ విధంగా వేరు చేయాలి. చేసిన వాటిని చెత్తకుండీలో మాత్రమే వేయాలని స్వచ్ఛ రథాలకు ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ పనికిరాని వస్తువులు ఇచ్చి వాటి ధరలకు అనుగుణంగా డబ్బులు లేదా వస్తువులను తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు.

నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

- జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖ సిటీ మే 17(మనసులో మాట).. విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 11 సేవలు, వీవవనశీయిఎ.ఖజూ.స్ర్శీజ.అఅ వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు ఆయా శాఖలకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్ష ఉంటుందని, సంబంధిత నివేదికలతో అధికారులు నిర్ణీత సమయానికి రావాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

భూగర్భ జలాలు పెంపొందడానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

- నీటి బిందువే, నేటి బందువు కరపత్రాలు శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను ఆవిష్కరణ

అనకాపల్లి ప్రతినిధి, మే 17 (మనసు లో మాట) : భూగర్భ జలాలు పెంపోందడానికి ఇంకుడు గుంతలు నిర్మించికోవాలని అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థాన చైర్మన్ పీలా నాగశ్రీను అన్నారు. అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అనకాపల్లి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం " నీటి బిందువే- నేటి బంధువు" కరపత్రశీ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పీలా నాగశ్రీను మాట్లాడుతూ " జలం లేనిదే జీవం లేదని, జనులంతా నీటి విలువ తెలుసుకొని కొనసాగితే భవిష్యత్తులో నీటి కష్టాలు, కొరతకు చోటు ఉండదన్నారు. ఈ బాధ్యత అందరిదీ అనుకుంటే అపార జల నిధులు మానవాళికి లభ్యమవుతాయన్నారు. వర్షపునీటి సేకరణ జీవన సరళిలో ఒక భాగంగా మలుచుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలను జాగృతి పరుస్తూ, అందర్నీ భాగస్వామి చేస్తూ గ్రీన్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం అని పేర్కొన్నారు. శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థాన సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి వై. శ్రీధర్ మాట్లాడుతూ " నీటి పొదుపుని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గుర్తించి, ఆచరించాలని, పకృతి ప్రసాదించిన సహజ వనరులు అన్నింటిలో నీరు అత్యంత విలువైనదని, నేలపై పడే ప్రతి వాన చినుకులు ఒడిసి పట్టాలని" ఆయన కోరారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, వృక్షమిత్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల గ్రహీత కొణతాల పణి భూషన్ శ్రీధర్ మాట్లాడుతూ " భూగర్భ జలాలను ఎంతయితే వెలికి తీసి వాడుకుంటామో, మరలా అంతటి సమానమైన నీటిని తిరిగి అందించగలగాలన్నారు. ప్రతి ఇంటిలోనూ ఇంకుడు గుంట ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం" నీటి బిందువే- నేటి బంధువు" కరపత్రాలను పంపిణీ కార్యక్రమం తోపాటు చల్లని మజ్జిగ, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు ను గ్రీన్ క్లబ్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కాగా గ్రీన్ క్లబ్ చేపడుతున్న వివిధ కార్యక్రమం లకు పలువురి అభినందనలు వ్యక్తం అయ్యాయి.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి శ్రీ నూకాంబికా దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు ఎన్. సతీష్ , గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు పెంటకోట ఉమామహేశ్వరరావు , భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ, నైశెట్టి సత్తిబాబు, పెంటకోట చంద్రరావు, బుద్ధ వెంకట్రావు, బేతాళం శేషసాయి, రావురి అనిత, సుంకర పద్మలత, అనీలా, వరలక్ష్మి, అధిక సంఖ్యలో గ్రీన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా చదరం తులసిరామ్ జన్మదిన సందర్భంగా మెగా మెడికల్ క్యాంపు



గాజువాక (మనసులోమాట)మే 17.. 86 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపీ మీసేవ జనరల సెక్రెటరీ చదరం తులసిరామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ , క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీను , కల్లేపల్లి శ్రీనివాసరావు , తెలుగు యువత అధ్యక్షులు గణపతి , కొర్లన రమేష్ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరావు మన రాష్ట్ర కార్యదర్శి, ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు 87 వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్ పాల్గొని తులసి రామ్ సేవలను ప్రశంసించి పుష్పగుచ్చం ఇచ్చి కేక్ కటింగ్ లో పాల్గొని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అలాగే పార్టీలో మరింత ఉన్నత స్థాయికి వెళ్ళాలని అన్నారు, చదరం తులసి రామ్ మాట్లాడుతూ ఈరోజు జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమంలో భాగంగా నేడు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ వెళు న్నామని, అందులో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించామని అలాగే పెన్షన్ నమోదు కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు, అయితే రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొనవలసినప్పటికీ మహానాడు షెడ్యూల్ పై మీడియా సమావేశంలో లేట్ అవ్వడంతో ఆయన హాజరు కాలేనప్పటికీ, తులసి రామ్ కి ఫోన్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కాలనీవాసులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి కి ముడుపులు మొక్కుబడి లు సమర్పించేందుకు బారులు తీరిన భక్తులు



అనకాపల్లి ప్రతినిధి, మే 17 (మనసు లో మాట): ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి గా విరజిల్లుతున్న నూకాంబిక అమ్మవారికి ముడుపులు, మొక్కుబడిలు సమర్పించేందుకు ఉదయం నుంచే క్యూలైన్ల్ లో భక్తులు బారులు తీరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వంట వార్పులు చేసుకోని అమ్మవారి కి పూజలు జరిపారు. వారంలో అన్నిదినాల కంటే ఆదివారం నాడు ఆలయ పరిసరాలు జాతర ను తలపించే సందడి భక్తులలో నెలకొంటుంది. స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా భక్తులకు మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. అలాగే అమ్మవారి నిత్య అన్నదానం తదితర కార్యక్రమాలతో భక్తులు సంతృప్తి వ్యక్తపరిచారు. ఇదిలావుంటే ముందుగా అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చేపట్టిన చర్యల పట్ల భక్తులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి దేవస్థాన చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కూటమి నాయకులు, అధికసంఖ్యలో భక్తులు తదిరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా జరిగిన యెర్నిమాంబ అమ్మవారి జాతర

- పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- ఆలయానికి పోటెత్తిన భక్తులు
- క్యూలైన్లో భక్తులను స్వయంగా అడిగి ఏర్పాట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే

విశాఖ సిటీ...మే17(మనసులో మాట).. జ్ఞానాపురంలో యెర్నిమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ సందర్భంగా స్థానిక దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ , పద్మజా దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, యెర్నిమాంబ అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించాను. జాతర మహోత్సవం గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ఏర్పాట్లపై ఎమ్మెల్యే స్వయంగా క్యూలైన్లో ఉన్న భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు స్వయంగా బిస్కెట్లు, మంచినీళ్లు, చలువ పుచ్చకాయ ముక్కలు అందజేశారు. జాతర వేడుకలకు భారీగా తరలివచ్చిన భక్తులతో ఎమ్మెల్యే దంపతులు ఆప్యాయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్వకేట్ కడుపుకొట్ల లియోజీరావు సంస్మరణ దినం

- మాజీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నివాళులు
- ఆయన మరణం వైఎస్ఆర్‌సీపీకి తీరని లోటు

విశాఖ సిటీ మే17 (మనసులో మాట).. భారత నావికాదళం, ఇండియన్ పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో సేవలందించిన దేశభక్తుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, న్యాయవాది కడుపుకొట్ల లియోజీ రావు సంస్మరణ దినం సందర్భంగా 41వ వార్డు మాజీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ ఘనంగా నివాళులు అర్పించారు.జ్ఞానాపురం ముద్దుబిడ్డగా, విద్యావంతుడిగా, పేదలను ప్రేమించే వ్యక్తిగా పేరుగాంచిన లియోజీ రావు 41వ వార్డు వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్‌గా పార్టీకి విశేష సేవలందించారు. 2024 ఎన్నికల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పూర్ణిమ మాట్లాడుతూ, "ఆయన మరణం వైఎస్ఆర్‌సీపీ పార్టీకి తీరని లోటు. లియోజీ రావు లాంటి మనిషిని మరల ఎన్నడూ చూడలేదు. నిస్వార్థ సేవకు, నిజాయితీకి ఆయన మారుపేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, పాత్రపల్లి సునీల్, సుజాత తదితరులు పాల్గొని లియోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వాకింగ్ తోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, మే 17 (మనసులో మాట) : వాకింగ్ తో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ప్రతీ ఒక్కరూ నడకను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో దశాబ్దాలుగా ప్రజల్లో నడక పట్ల అవగాహన కల్పిస్తున్న 'వాకర్స్ ఇంటర్నేషనల్' డిస్ట్రిక్ట్ 102 రెండవ క్యాబినెట్ మీటింగ్, 40వ వార్షికోత్సవ వేడుకలు శ్రీకాకుళంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ 1986 అక్టోబర్ 2న ఆల్వార్ దాస్ స్థాపించిన ఈ సంస్థ ఆశయాలను కొనియాడారు. "నడవండి – నడిపించండి – ఆరోగ్యాన్ని పొందండి" అనే సమున్నత లక్ష్యంతో ఈ సంస్థ ప్రారంభమైందని గుర్తుచేశారు. శారీరక, మానసిక ఉల్లాసానికి, దృఢత్వానికి ప్రతిరోజూ నడక ఎంతో అవసరమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ తర్వాతే కాకుండా, యువత ముందు నుంచే వాకింగ్ ను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. వయోవృద్ధులు సైతం ఎంతో చురుకుగా ఉండటానికి క్రమం తప్పని వాకింగే కారణమన్నారు. కేవలం వాకింగ్ కే పరిమితం కాకుండా వాకర్స్ క్లబ్ సభ్యులు లక్షలాది రూపాయలు వెచ్చించి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా "స్వచ్ఛ శ్రీకాకుళం" నిర్మాణంలో ప్రతీ ఒక్క వాకర్ భాగస్వామ్యం వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్లబ్ సభ్యులు, ఇతర ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వేదికపై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, అద్భుతంగా శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేసిన పలువురు చిన్నారులను ఆయన మెమెంటోలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

దిమిలిలో ఉచిత మెగా వైద్య శిబిరం

రాంబిల్లి మే 17 మనసులో మాట.. రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో "మన ఊరు వంతు సేవ" చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఆర్ఐ అనిల్ నీరుకొండ హాస్పిటల్ మరియు హెచ్‌సీజీ క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బృందాలు సంయుక్తంగా నిర్వహించాయి.

శిబిరంలో కంటి పరీక్షలు, జనరల్ ఫిజీషియన్ సేవలు, ఆర్థోపెడిక్ పరీక్షలు, గైనకాలజీ, ఆప్తమాలజీ, ఈసీజీ పరీక్షలు, క్యాన్సర్ ఓరల్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. మొత్తం 55 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి గ్రామ ప్రజలు విశేష స్పందన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొటాపు వడ్డికాసులు, సేనాపతి ధర్మేశ్, కన్నం బాలాజీ రావు, బొద్దపు అప్పలనాయుడు, బొద్దపు మాణిక్యాలరావు ట్రస్ట్ చైర్మన్ బొద్దపు శ్రీనివాసరావు, తుమ్మల ఏలేసు, శాంత సురేష్, బొద్దపు సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విశాఖ రైల్వే జోన్‌లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

- ఏపీ ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్ - కంచాలు,గరిటెలతో జెటి రామారావు నిరసన
- గెజిట్ నోటిఫికేషన్‌లో వెంటనే మార్పులు చేయాలి - విశాఖ రైల్వే స్టేషన్ ఇక్కడుంటే, ఉద్యోగాలకు ఏపీ యువతను భువనేశ్వర్ ఎందుకు పంపుతున్నారు? లికేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు జేఏసీ ప్రశ్న

విశాఖసిటీ..మే17 (మనసులో మాట).. విశాఖ రైల్వే జోన్‌లో స్థానిక యువతకు అన్యాయం జరుగుతోందని, వెంటనే గెజిట్ నోటిఫికేషన్‌లో మార్పులు చేసి స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ఏపీ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు జెటి రామారావు డిమాండ్ చేశారు. విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని గురజాడ అప్పారావు విగ్రహం వద్ద ఆదివారం కంచాలు, గరిటెలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జెటి రామారావు మాట్లాడుతూ, విశాఖపట్నంలో రైల్వే ప్రయాణీకులకు విశాఖ రైల్వే స్టేషన్ ఉంటే, ఏపీ నిరుద్యోగులను ఉద్యోగాల కోసం భువనేశ్వర్, తెలంగాణకు ఎందుకు పంపుతున్నారు? ఈ కారణంగా బీహార్, ఒడిశా, బెంగాల్, తెలంగాణ వారు విశాఖ వాసులుగా మారుతున్నారు. ఇది వైజాగా లేక కలకత్తానా?" అని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రశ్నించారు.

రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు ఒడియా, హిందీ, ఇంగ్లీష్‌లో ఉంటే తెలుగు వారికి సమన్యాయం ఎలా దక్కుతుంది? వేరే రైల్వే జోన్లలో ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తే 10 సంవత్సరాలు 'నాన్ లోకల్' అవుతామని నిబంధన పెడితే, విశాఖ రైల్వే జోన్ వల్ల ఆంధ్ర యువతకు ప్రయోజనం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువతకు కేవలం డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారానే ఉద్యోగాలు ఇవ్వాలి. అనవసర పరీక్షలతో యువతను వేధించవద్దు. రైల్వే నియామకాల్లో అమలవుతున్న నెగటివ్ మార్కింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే నిరుద్యోగులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో బిడ్డకు రూ.30 వేలు, నాలుగో బిడ్డకు రూ.40 వేలు ఇస్తామనడం పుండు మీద కారం చల్లినట్లుగానే ఉందని విమర్శించారు.విశాఖ రైల్వే జోన్ పేరుతో మోసం చేస్తే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తాం. స్థానికుల హక్కులు కాపాడకపోతే కేంద్ర ప్రభుత్వంపై ప్రజా ఆగ్రహం తప్పదు. వెంటనే విశాఖలో భారీ రైల్వే జాబ్ మేళా నిర్వహించాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే కార్మిక నేత కె. రామచంద్రమూర్తి, జేఏసీ నాయకులు బి. నీలకంఠం, ఆర్. తాతారావు, జి. సుమతి, గొలగాని రాము, గొలగాని లక్ష్మి, కె. దానయ్య, కస్తూరి వెంకట్రావు, జిమ్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన మురళీమోహన్

గజపతినగరం, మే 17 (మనసులో మాట) : సింహాచలం దేవస్థానం ఆలయ కమిటీ బోర్డు సభ్యునిగా నియమితులైన కనకల మురళీమోహన్ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను గజపతినగరం పార్టీ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మురళీమోహన్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసన

- అరకు నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ

అనంతగిరి మే 17 (మనసులో మాట).. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతుండడంతో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె నిరాసన కార్యక్రమం అరకు నియోజకవర్గ శాసన సభ్యులు రేగం మత్స్య లింగం ఆధ్వర్యంలో అరకు లోయలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహిస్తుందని అనంతగిరి మండలం వై .ఎస్ .ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ తెలిపారు ఈ నిరాసన కార్యక్రమంలో అరకు నియోజకవర్గనికి చెందిన ఆరు మండలాల వై ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ విభాగాల గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు నిరాసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎన్నికలకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలుడీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చిన ఆ హామీలను విఫలమయిందని ఎద్దేవా చేశారు దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే మన ఆంధ్ర రాష్ట్రంలో అధిక ధరలకు పెట్రోలు డీజిల్ విక్రయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ధరలు తగ్గించడం బదులు మరింతగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై భారీగా ఆర్థిక భారం మోపడంతో పాటు, రైతాంగం మరియు రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది ఆయన అన్నారు.

ఈ నేపథ్యంలో 18 05 2026 సోమవారం నియోజక వర్గం ప్రధాన కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతరం అందుబాటులో ఉన్న తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని, అన్నారు కావున అనంతగిరి మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ సర్పంచులు ఎం పి టి సి లు వివిధ అనుబంధాల విభాగాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు

రైతు సంక్షేమమే ధ్యేయంగా కొమరవోలులో

సాగునీటి కాలువల పనులకు శంకుస్థాపన

చేసిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎస్.ఎన్. రాజు

రోలుగుంట మనసులో మాట మే 17.. అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం కొమరవోలు గ్రామంలో ఆవ కుడి మరియు ఎడమ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆవ కుడి కాలువకు రూ. 9,80,000, ఎడమ కాలువకు రూ. 9,80,000 నిధులను మంజూరు చేసింది. ఈ అభివృద్ధి పనులకు చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎస్.ఎన్. రాజు ఈరోజు కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ రైతులకు సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడం కోసం మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఈ కాలువల నిర్మాణంతో స్థానిక రైతులకు నీటి అందుబాటు పెరిగి, వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటాం.

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.వి. సత్యనారాయణ, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఏపీవో ఈశ్వరరావుతో పాటు రాజకీయ ప్రముఖులు, మరియు రోలుగుంట మండల టీడీపీ అధ్యక్షులు చంద్ర, ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు సుర్ల బాబులు. నీటి సంఘం అధ్యక్షులు పోతల శీను, కన్నంపేట మాజీ సర్పంచ్ దంట్ల అరుణ రాజేష్, నీటి సంఘం వైస్ అధ్యక్షులు & రావికమతం మండలం బీజేపీ ప్రధాన కార్యదర్శి దంట్ల సత్యనారాయణ, వీఆర్పీ సేనాపతి పద్మ, బాబురావు, అచ్యుతరావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్కల్ సాంస్కృతిక సమాజం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- ఒడియా సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు కృషి చేస్తాం - నూతన అధ్యక్షులు జే.కె.నాయక్

విశాఖ సిటీ, మే17 (మనసులో మాట).. విశాఖపట్నంలోని ఒడియా సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖ సామాజిక-సాంస్కృతిక సంస్థ ఉత్కల్ సాంస్కృతిక సమాజం 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సిరిపురంలోని సమాజం ప్రాంగణంలో జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సభ్యులు, శ్రేయోభిలాషులు ఉత్సాహంగా పాల్గొని సమాజ ఐక్యతను చాటారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడుగా జితేంద్ర కుమార్ నాయక్ ఉపాధ్యక్షులుగా సోమనాథ్ సాహు, బిరాజ్ దాస్ కార్యదర్శిగా సత్యబ్రత ద్వివేది,సాంస్కృతిక కార్యదర్శిగా సీమా మొహంతి , కోశాధికారిగా సత్యనారాయణ బెహెరా ఎన్నిక కాబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఒడియా సంస్కృతి, వారసత్వం, సామాజిక సౌహార్దాన్ని అభివృద్ధి చేసేందుకు సాంస్కృతిక, సాహిత్య, సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఉత్కల్ సాంస్కృతిక సమాజం ఆంధ్రప్రదేశ్‌లోని ఒడియా వలసదారులలో ఐక్యత, గుర్తింపు, స్నేహభావాన్ని పెంపొందిస్తూ స్ఫూర్తిదాయక సంస్థగా కొనసాగుతోందని సంస్థ పిఆర్ఓ అరుణ్ కుమార్ దాస్ తెలిపారు.

అనకాపల్లి లో ఘనంగా బొడ్డేడ శివ జన్మదిన వేడుకలు

అనకాపల్లి ప్రతినిధి, మే17 (మనసు లో మాట):అనకాపల్లి గవరపాలెం లో రాష్ట్ర గవర కార్పోరేషన్ మాజీ డైరెక్టర్, వైఎస్ఆర్సీపి నాయకులు బొడ్డేడ శివ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ముఖ్యఅతిథి లుగా అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సీపి ఇంచార్జి మలసాల భరత్ కుమార్, రాష్ట్ర మహిళా వైఎస్ఆర్సీపి అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, జిల్లా వైఎస్ఆర్సీపి మహిళా అధ్యక్షురాలు ఎల్.సుజాత, చోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పరిశీలకులు గండి రవి హాజరయ్యారు. ముందు గా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శివ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అతిథులు శివ దంపతులకు గజమాలలు వేసి,షీల్డ్ ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సీపి అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, 80 వ వార్డు వైకాపా ఇంచార్జి కే. ఎం నాయుడు, రాష్ట్ర వైకాపా యూత్ సెక్రటరీ మలసాల కుమార్ రాజా, అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, 84 వ వార్డు వైకాపా ఇంచార్జి కోరుకొండ రాఘవ, కశింకోట మండల వైకాపా నాయకులు కలగా గున్నయ్యనాయుడు, అనకాపల్లి మండల వైకాపా అధ్యక్షులు పెడిశెట్టి గోవింద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, జిల్లా వైకాపా డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సిద్ధార్ధ్, వైకాపా రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీ జ్ఞానదీప్, రాష్ట్ర యూత్ సెక్రటరీ వుగ్గిన అప్పారావు, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ మారిశెట్టి శ్రీను, యూత్ ప్రెసిడెంట్ వేగి త్రినాథ్, బూత్ వింగ్ ప్రెసిడెంట్ సురిశెట్టి సత్తి బాబు, 81 వ వార్డు వైకాపా నాయకులు సుంకర వెంకటేశ్వర రావు, కాంద్రేగుల వెంకట సాంబ, రాపేటి మహాలక్ష్మీ నాయుడు, రాపేటి సునీల్, బుద్ధ రమేష్, పి. గోపి, కే.గోవింద్, ఎం. శేఖర్, సి హెచ్. కోటి, కర్రి సత్తిబాబు, 80 వ వార్డు నాయకులు, పట్టణ నాయకులు మల్లేష్, కోంకి శ్రీరామూర్తి, అధికసంఖ్యలో వైఎస్ఆర్సీపి నాయకులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

క్రెడిట్ చోరీలో వైసీపీ ఆరితేరింది

- అన్నా క్యాంటీన్ నిర్వహణ ఎంతో సంతృప్తినిచ్చింది మంత్రి కొండపల్లి

- వైసిపి గతంలో అభివృద్ధిని పక్కనపెట్టి నేడు క్రెడిట్ చోరీకి ప్రయత్నం చేస్తుందని మంత్రి విమర్శ...

గజపతినగరం, మే 17 తేదీ (మనసులో మాట):-భోగాపురం ఎయిర్‌పోర్టు, మూలపేట పోర్టు నిర్మాణాల క్రెడిట్ తమదేనని వైసీపీ నేతలు చెప్పుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. గజపతినగరంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తమ అభివృద్ధిని చెప్పుకోలేక కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు బురదజల్లుతున్నారని మండిపడ్డారు. మానాపురం బ్రిడ్జి గత టీడీపీ ప్రభుత్వంలోనే మంజూరైందని, వైసీపీ ఐదేళ్లలో కనీసం 20% పనులు కూడా చేయలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఐదున్నర దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం లేని భోజరాజపురం, పి.లింగాలవలస, పాపయ్యవలస లాంటి గ్రామాలకు రహదారులు నిర్మించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇదే తరహాలో దత్తిరాజేరు మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏమాత్రం పట్టించుకోలేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 8 కోట్లతో పనులు పూర్తి చేశామని, శాశ్వత పరిష్కారం కోసం మరో రూ. 20 కోట్లు మంజూరు చేయించామని వెల్లడించారు. గజపతినగరంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ద్వారా రోజూ 800 మందికి రూ. 5 కే కడుపునిండా భోజనం అందించడం అత్యంత సంతృప్తినిస్తోందన్నారు. ఈ రెండేళ్లలో నియోజకవర్గంలో డ్రైనేజీ, రహదారుల సమస్యలు పరిష్కరించి, ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు, మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ గోపాల రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మక్కువ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- పెట్రోల్ డీజిల్ ధరలపై ప్రజలకు మభ్యపెట్టే నాటకం - జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ వినూత్న నిరసన

మునగపాక, మే 17, మనసులో మాట.. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక మెయిన్ రోడ్డులో పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు పై వైఎస్సార్సీపీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,రాష్ట్రంలో పెరుగుతున్న పెట్రోల్,డీజిల్ ధరలకు నిరసనగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ సారథ్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి, ధరల నియంత్రణలో విఫలమైందని విమర్శించారు.పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, ఆటో మరియు రవాణా రంగాలకు చెందిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ప్రజల తరపున పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చినాయుడు మరియు మండలం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవస్థాన డైరెక్టర్లుగా మహిళలను గుర్తించింది కూటమి ప్రభుత్వం

- కానిపాక వరసిద్ధి వినాయక దేవస్థానం బోర్డు డైరెక్టర్ : చల్లా కృష్ణవేణి

కె. కోటపాడు, మే 17(మనసులో మాట) : అనకాపల్లి జిల్లా, మాడుగుల నియోజకవర్గం దేవరపల్లి మండలం మారుమూల గ్రామం రైవాడ నుండి శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చల్ల కృష్ణవేణి నియమితులయ్యి ఈ ప్రాంత భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు కృష్ణవేణి అన్నారు. అలాగే శ్రీకాళహస్తి బోర్డు డైరెక్టర్గా ఎలమంచిలి నియోజకవర్గ నుంచి బేల స్రవంతి కూడా నియమించి మహిళల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న గౌరవ మర్యాదలకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ఆయా దేవస్థానాలకు వెళ్లిన వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ దర్శన భాగ్యం కల్పిస్తున్నామన్నారు. దేవరపల్లి మండలం రాయవాడ గ్రామానికి చెందిన కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ చల్ల కృష్ణవేణి భర్త చల్లా నానాజీ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులుగా వాళ్ళు సేవలు అందించి పార్టీకి సేవలు అందించినందుకు ఆయన భార్యకు ఈ డైరెక్టర్ పదవి దక్కినట్లు ఆమె తెలిపారు.

రోడ్డు కల నెరవేరింది

అనంతగిరి, మే 17 (మనసులో మాట).. అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని కొండిబ పంచాయతీ బొర్ర రోడ్డు నుండి టోకూరు వరకు రోడ్డు లేక పాదచారులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో అయితే ఇటీవల వారి కళ నెరవేరింది బొర్ర రోడ్డు నుండి టోకూరు వరకు మువ్వంవలస,లింబగూడ, కుమ్మరి వలస గ్రామాల్లో180 కు పైబడి గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుండి ఆయా గ్రామాలకు సరైన రహదారి ఇబ్బందులు పడుతుండేవారు. గ్రామాల నుంచి బొర్ర రోడ్డుకు వచ్చేంత వరకు ప్రయాణానికి నరక యాతనపడేవారు ఈ మార్గంలో వాహన శోధకులు ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. అయితే కూటమి ప్రభుత్వం పాలన రావడంతో పంచాయతీరాజ్ శాఖ (పిఐయు) ఇంజనీరింగ్ విభాగం నిధులు కేటాయించి బొర్ర రోడ్డు నుండి టోకూరు వరకు సుమారు రెండు కిలోమీటర్లు 72 లక్షల వ్యయంతో రోడ్డు పూర్తి చేశారు. 2021నుంచి 2023 వ సంవత్సరంలో వైయస్సార్సీపి పార్టీ రోడ్డు మంజూరు చేయగా అర్ధాంతరంగా ఆగిపోయింది. పూర్తి చేయవలసిన రోడ్డు సంవత్సరాలు తరబడి పనులు పునరా ప్రారంభించకపోవడంతో గ్రామస్తులు ఆశలు వదిలేసినట్టు అయింది. అయితే కూటమి ప్రభుత్వం చొరవతో గ్రామస్తుల ఆశలు చిగురించాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక తమ సమస్య పరిష్కారమైందని లింబగూడ,మువ్వం వలస, కుమ్మరివలస గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే మధ్య మధ్యలో సిసి రోడ్డు సుమారు 20 సంవత్సరాలు ముందు నిర్మించారు. అందువలన సిసి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ఒకపక్క బీటీ రోడ్డు వేశారన్న ఆనందం మరోపక్క సిసి రోడ్డు పాడైపోయిందన్న ఆవేదన కలచి కలచి వేస్తుందని గ్రామస్తులు తెలిపారు సంబంధిత అధికారులు నిధులు మంజూరు చేసిసిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నరు,

పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన సాలాపు రామారావు

గాజువాక (మనసులోమాట)మే 17.. శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం పాలక మండలి సభ్యులు సాలపు రామారావు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా సాలపు రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలన అభివృద్ధి సంక్షేమంలో ముందడుగులో ఉందని అన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు రెండోసారి ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. సీనియర్ నాయకుడుగా నన్ను గుర్తించి శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం పాలకమండలి సభ్యుడుగా నియమించినందుకు పల్లా శ్రీనివాసరావుకి రుణపడి ఉంటానని అన్నారు. కష్టపడే ప్రతి ఒక కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మరింత ఉత్సాహంతో పని చేయాలని పల్లా సూచించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అక్కిన లక్ష్మణరావు,డివిసత్యరావు, వెంకటేశ్వరరావు, నాయుడు పాల్గొన్నారు.

జల ధార - జల హారతి

నాతవరం మే 17 (మనసులో మాట).. నాతవరం మండలంలో కొన్ని గ్రామాలకు గొలుసు కట్టు చెరువులకు స్లూయిస్ రిపేర్లకు 49.20 లక్షలు మంజూరు చెయ్యడం జరిగింది. గునుపూడి గ్రామంలో 3 చిన్నగోలుగుండ పేట గ్రామం 2 ఎస్. బి పట్నం గ్రామం 1 ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న గొలుగొండ పేట గ్రామంలో గున్నబతుల చెరువు వద్ద తాండవ రిజర్వాయర్ చైర్మన్ కరక సత్యనారాయణ గారు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, ంఎ పట్నం గ్రామ జు× సర్పంచ్ లోకవరపు సత్యనారాయణ, చిన్న గొలుగొండ పేట పార్టీ ప్రెసిడెంట్ కరక జమీలు, కన్నబాబు,పెదబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ నాని, గునుపూడి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు సబ్బవరపు దేముడు మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం

ఎలమంచిలి టౌన్, మే17,మనసులో మాట.. ఎలమంచిలి గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమలింగపాలెం గ్రామ సమీపంలో శారదా నదిపై ఉన్న గోకివాడ డ్యామ్ వద్ద గుర్తుతెలియని పురుషుడి మృతదేహం ఆదివారంనాడు పోలీసులు గుర్తించారు. మృతుడు వయస్సు 35 నుండి 40 సంవత్సరాలు మధ్యలో ఉంటుందని,శరీరంపై బాహ్య గాయాలు ఏమి లేవు,ఈ సంఘటన ముందు రోజు జరి ఉండవచ్చన్నారు.మృతదేహాన్ని భద్రపరచడం మరియు తదుపరి ప్రక్రియల కోసం నక్కపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎవరైనా మృతుడిని గుర్తించినా లేదా అతని గుర్తింపుకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిసినా, దయచేసి సంప్రదించండి. ఎస్ఐ, యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ 9440796104 తెలియజేయగలరని ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

అనకాపల్లి మాతృభూమి సంఘ సేవలు భేష్

ఆ సంఘ సేవలు పట్ల పలువురి ప్రశంస

అచ్చుతాపురం ఇంటిగ్రేటెడ్ మానసిక వికలాంగుల ఆశ్రమం కు నిత్యవసర సరుకులు అందజేత

అనకాపల్లి ప్రతినిధి, మే 17 (మనసులో మాట): అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో గల ఇంటిగ్రేటెడ్ మానసిక వికలాంగుల పిల్లల ఆశ్రమం కు అనకాపల్లి మాతృభూమి సంఘం, విటిసి హెల్పింగ్ హాండ్స్ సంయుక్త అధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఆ రెండు సంస్థల ప్రతినిధులు ఆదివారం 10 బస్తాలు బియ్యం, రెండు నూనె డబ్బాలు, 15 కేజీ లు కందిపప్పు, 5 కేజీల చింతపండు ఇంటిగ్రేటెడ్ మానసిక వికలాంగుల ఆశ్రమం కు అందజేశారు . అనంతరం మాతృభూమి సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు, మాతృభూమి సేవా సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు అల్లక రాజు మాట్లాడుతూ ప్రతి నెల నిత్యవసర సరుకులు అందజేయం జరుగుతుందన్నారు. ఎల్. వి రమణమూర్తి , సీతారామ్ , బ్రహ్మానందం, శ్రీనివాస్ రాజు , జగన్మోహన్ త్రినాథ్ పట్నాయక్ , చంద్ర శేఖర్ , నీలకంఠ ప్రసాద్ పట్నాయక్ పాల్గొన్నారు.

పెట్రోల్. డీజిల్. గ్యాస్ ధరలపై ప్రజల గోడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు వినపడతాలేదా?

మోడీ ఎన్నికల హామీ విస్మరించి ప్రజల పై భారాలు మోపుతారా? - సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

బొబ్బిలి (మనసులో మాట)మే 17:- దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని ఇన్నిసార్లు పెంచుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, ప్రజల రక్తాన్ని పిండి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు.

పెట్రోల్, డీజిల్. గ్యాస్ ధరల పెరుగుదల వల్ల కేవలం వాహనదారులకే కాదు, సామాన్య ప్రజల జీవితమంతా తీవ్ర ప్రభావానికి గురవుతోందన్నారు. రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరిగి పంటలు సాగు చేయడం భారంగా మారిందన్నారు. ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు అందరూ ఈ ధరల పెంపుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా ఎక్సైజ్ సుంకాలు పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని ఫయాజ్ ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై భారీ పన్నులు విధించి ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. "ప్రజల బాధలు పట్టని మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ పాలన వైపు నెడుతోందని.ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర సంక్షోభంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రచార రాజకీయాల్లో మునిగిపోయింది" అని విమర్శించారు. సీపీఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, పెట్రోల్, డీజిల్. గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలపై విధిస్తున్న అధిక పన్నులను రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఉద్యమాలనుమరింత ఉద్రిక్తం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మునకాల శ్రీనివాస్. పట్టణ నాయకులు జిసత్యనారాయణ పాల్గొన్నారు

మంచినీటి సౌకర్యం కల్పించండి

- చేతులు జోడించి మోకాళ్ళతో నిరసన

అనంతగిరి, మే 17 (మనసులో మాట).. అల్లూరి జిల్లా మౌలిక సదుపాయం అంటే గుర్తొచ్చేది రోడ్డు రవాణా త్రాగునీరు సాగునీరు విద్యుత్తు విద్యా వైద్యం ఇటువంటి సౌకర్యం ఏది లేని అనంతగిరి మండలం రొంపల్లి పంచాయితీ మొరలోవ గ్రామంలో చాలా ఏళ్లుగా మంచి నీటి సమస్య వెంటాడుతూనే ఉంది త్రాగునీరు లేక గ్రామ గిరిజనులు తీవ్ర ఇబ్బందులు మంచినీటి సౌకర్యం కల్పించాలని చేతులు జోడించి మోకాళ్ళతో వినూత్న నిరాశనతో కోరుతున్నారు మేరలోవ గ్రామంలో12 కుటుంబాలు గిరిజనులు జీవనం సాగిస్తూన్నారు. మంచినీరు కోసం ఎత్తైన కొండ దిగి అడుగు భాగంలో లోయలో సొంతగా గోతులు తవ్వి ఊరిన నీరు త్రాగవలసిన దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు వేసవికాలం తీవ్రమైన ఎండలతో నీరు అడుగంట్టిపోయి బిందె నీరు దొరకక నాన్న అవస్థలు పడుతుంటే ఒకపక్క పశువులు జంతువులు అదే నీటి ఉపయోగం కావడంతో త్రాగునీరు కలుషితమై రోగాల బారిన పడి అనారోగ్య పాలవుతున్నామని గ్రామస్తులు తెలిపారు గ్రామంలో త్రాగు నీళ్లు లేక వర్షం కోసం ఆకాశం వైపు చూడటం తప్ప ఎటువంటి ప్రత్యయం లేదన్నారు మోరలోవ గ్రామ నీటి సమస్యలపై స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని అల్లూరి జిల్లా కలెక్టర్ తమ గిరిజన మారుమూల గ్రామాన్ని సందర్శించి. మంచినీరు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు వైద్యం కోసం విజయనగరం జిల్లా మెంటాడ లేదా గజపతినగరం హాస్పిటల్ కి వెళ్ళవలసివస్తుందని గ్రామస్తులు తెలిపారు కార్యక్రమంలో కంచూర్తి పెంటమ్మ. సెంపి కన్నమ్మ. కంచూర్తి మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

విజ్జి స్టేడియంలో 'ప్రపంచ రక్తపోటు దినోత్సవం'

- మహారాజాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

నెల్లిమర్ల, మే 17, మనసులో మాట.. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని మహారాజాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆదివారం విజయనగరంలోని విజ్జీ స్టేడియంలో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. మిమ్స్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సహకారంతో జరిగిన ఈ వైద్య శిబిరంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థులు, హౌస్‌సర్జన్లు (ఇంటర్న్స్) పాల్గొన్నారు. ఉదయాన్నే స్టేడియానికి వచ్చిన క్రీడాకారులు, వృద్ధులకు మిమ్స్ వైద్య బృందం ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు పరీక్షలు, ఎత్తు, బరువు ఆధారంగా బాడీ మాస్ ఇండెక్స్ గుర్తింపు స్థూలకాయం, గుండె జబ్బుల ముప్పుపై విశ్లేషణ చేశారు. పరీక్షలు చేయించుకున్న వారికి రక్తపోటు నివారణకు, దాని నియంత్రణకు రోజువారి జీవితంలో చేసుకోవాల్సిన మార్పులపై వైద్యులు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. 60 మంది ఈ శిబిరానికి విచ్చేసి ఉచిత పరీక్షలు చేయించుకోవడంతో పాటు, బీపీ నియంత్రణపై అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పీజీ విద్యార్థులను, ఇంటర్న్స్‌ను మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అభినందించింది. అలాగే, సమాజ శ్రేయస్సు కోరి ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడానికి నిరంతర సహకారం, ప్రోత్సాహం అందించిన మిమ్స్ యాజమాన్యానికి కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

లోవతల్లి అమ్మవారి పండగ బ్రోచర్ ఆవిష్కరణ

రాంబిల్లి మే 17 మనసులో మాట.. రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో ఈనెల 19న అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ లోవతల్లి అమ్మవారి పండగకు సంబంధించిన పత్రికా బ్రోచర్‌ను స్థానిక ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని దిమిలి పీఏసీఎస్ అధ్యక్షుడు, జనసేన నాయకుడు పొట్నూరు శివశంకర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే శివశంకర ప్రత్యేక చొరవతో అఖిలపక్ష కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి పండగకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు. గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిర్వహిస్తున్న లోవతల్లి అమ్మవారి పండగను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేస్తున్నట్లు శివశంకర తెలిపారు. ప్రతి సంవత్సరం కన్నా ఈసారి మరింత వైభవంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ద్వారపురెడ్డి నానాజీ, టీడీపీ సీనియర్ నాయకులు, యూత్ ప్రెసిడెంట్ నీరుకొండ గోవిందరావు, సేనాపతి సూరిబాబు, మాజీ పాల సంఘం అధ్యక్షుడు ద్వారపురెడ్డి గోవిందరావు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా

ఆడారి కాశిబాబు నియామకం

మునగపాక, మే 17, మనసులో మాట.. మండల కేంద్రం మునగపాక గ్రామానికి చెందిన ఆడారి కాశిబాబును కేంద్ర వైసీపీ కార్యాలయం నుండి అనకాపల్లి జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు అందాయి. కాశి బాబు గతంలో మునగపాక పంచాయతీ వార్డు సభ్యులుగా, మండల వైసీపీ అధికార ప్రతినిధిగా పలు పదవులు స్వీకరించి వాటికి వన్నెతెచ్చారు. నలుగురిని ఆకట్టుకునే మనస్తత్వం అందరితో నవ్వుతూ పలకరించే గుణం ఉండడంతో ఎక్కువమంది ప్రజలతో మమేకమైపోతారు. ఈ సందర్భంగా కాశి బాబు మాట్లాడుతూ నేను పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం హర్షనీయమన్నారు. రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో మండలంలోని నూరుశాతం ఎంపీటీసీలు, సర్పంచులను గెలిపించుకునే బాధ్యత వైసిపి పార్టీ ఉమ్మడిగా కృషి చేస్తానని అన్నారు. అలాగే అధికార పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు ప్రజలను చైతన్యం చేస్తూ అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేసే విధంగా పని చేస్తానని అన్నారు. తనకి పదవి రావడానికి కారణమైన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎలమంచిలి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే యువి కన్నబాబు రాజుకు కాశిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. కాశి బాబుకి పదవ రావడం పట్ల మండలంలోని ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వైసీపీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

యుద్ధం సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచింది

- బిజెపి విధానాలు పై సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం మండిపాటు

అనకాపల్లి ప్రతినిధి, మే 17 (మనసు లో మాట): యుద్ధం సాకు తో పెట్రోల్, డిజిల్ ధరలు పెంచిన బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డివిరిసేటట్టు ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం అన్నారు. అనకాపల్లి జిల్లా సిపిఎం కార్యాలయం లో ఆదివారం సిపిఎం అనకాపల్లి జిల్లా ప్లీనరీ సమావేశం ఎం.అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం హాజరయ్యారు. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు కె.త్రిమూర్తులు పతాకావిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం యుద్ధం సాకుతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలు నడ్డివిరుస్తుందన్నారు. ఎన్నికల వరకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగవని చెప్పిన ప్రధాని, ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలని చెబుతూనే ధరలు పెంచుతున్నారన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు మార్పు చేసి ఫేస్ యాప్ పేరుతో జాబ్‌కార్డులు రద్దు చేయడం, బడ్జెట్‌లో నిధులు తగ్గించి క్రమక్రమంగా పథకాన్ని రద్దుచేసి పేదల నోట్లో మట్టికొట్టాలని చూస్తున్నారన్నారు. ఇదిలావుంటే అనకాపల్లి జిల్లాలో బలవంతపు భూసేకరణ పేరుతో పేదల నుంచి అన్యాయంగా భూములు లాక్కొని ధనవంతులకు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారని విమర్శించారు. నిర్వాసితులకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన పరిహారం, పునరావాసం, ఆర్.కార్డులు ఇవ్వకుండా రోడ్డున పడేయడం దుర్మార్గమన్నారు. ప్రజల మౌళిక వసతులైన మంచినీరు, రోడ్లు వంటి సమస్యలు పరిష్కరించడం లో శ్రద్ధ చూపిన ప్రభుత్వం పేదల భూములను దుర్మార్గంగా లాక్కోవడం అన్యాయమన్నారు. జిల్లాలో ఇప్పటికే కాలుష్యంతో సతమతమౌతున్న ప్రజల నెత్తిన మరింత కాలుష్యకారకమైన బల్క్‌డ్రగ్ వంటి రసాయన కంపెనీల కోసం భూములు తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో ఆకతాయిల ఆటకట్టించిన నెల్లిమర్ల పోలీసులు

'పల్లె నిద్ర'తో తీరిన మహిళల భయం!

నెల్లిమర్ల, మే 17: మనసులో మాట.. పోలీసులు ప్రజలకు మరింత చెరువైనప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని నెల్లిమర్ల ఎస్ఐ బి. గణేష్ నిరూపించారు. ఇటీవల ఆయన మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో నిర్వహించిన 'పల్లె నిద్ర' కార్యక్రమం గ్రామంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టింది. గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకునే క్రమంలో స్థానిక మహిళలు తమ ఆవేదనను ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ఉన్న రెండు బావుల్లో స్నానాలు చేయడానికి విజయనగరం పట్టణం మరియు ఇతర ప్రాంతాల నుండి అనేకమంది ఆకతాయిలు వస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఆదివారం రోజుల్లో ఈ ఆకతాయిల హంగామా ఎక్కువగా ఉంటోందని, వారి అసభ్య ప్రవర్తన కారణంగా తాము పొలాలకు వెళ్లడానికి కూడా భయపడుతున్నామని మహిళలు ఎస్ఐ బి. గణేష్‌కు వివరించారు.

పోలీస్ స్టైల్లో గట్టి కౌన్సిలింగ్..

మహిళల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎస్ఐ గణేష్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఆదివారం కావడం, ఆకతాయిలు వచ్చే సమయం కావడంతో తన సిబ్బందితో కలిసి కొత్తపేట గ్రామ బావుల వద్ద నిఘా పెట్టారు. అక్కడకు వచ్చిన ఆకతాయిలను చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం వారికి తమదైన శైలిలో గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఆకతాయిల పశ్చాత్తాపం:

పోలీసుల దెబ్బకు దిగొచ్చిన ఆకతాయిలు.. తాము చేసిన తప్పును ఒప్పుకున్నారు. ఇంకెప్పుడూ ఈ గ్రామం వైపు గానీ, పొలాల్లోని బావుల వైపు గానీ రామని, ఎవరికీ ఇబ్బంది కలిగించమని చేతులు జోడించి క్షమాపణలు చెప్పారు.

గ్రామస్తుల హర్షం..

సమస్యను చెప్పిన వెంటనే స్పందించి, ఆకతాయిల ఆటకట్టించిన నెల్లిమర్ల ఎస్ఐ బి. గణేష్, వారి సిబ్బందిని కొత్తపేట గ్రామ పెద్దలు, మహిళలు మనస్ఫూర్తిగా అభినందించారు. పోలీసుల తక్షణ చర్యతో తమకు భయం పోయిందని, ఇకపై స్వేచ్ఛగా పొలాలకు వెళ్లగలమని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

ఇంటి తాళాలు పగులగొట్టి ఆరు తులాల బంగారు నగలు చోరీ

- కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పట్టణ పోలీసులు

నర్సీపట్నం రూరల్, మే 17, (మనసులో మాట) : ఇంటి తాళాలు పగలగొట్టి ఆరు తులాల బంగారు నగలు చోరీ చేసిన ఘటన నర్సీపట్నంలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ షేక్ గఫూర్ అందించిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి సమయంలో, నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివపురంలో నివాసం ఉంటున్న మద్దికొండ సిరిల్ పాల్ ఇంటికి తాళాలు వేసి విజయవాడకు వెళ్లిన సమయంలో, గుర్తుతెలియని దొంగలు ఇంటి మెయిన్ డోర్ లాక్ మరియు ఐరన్ గ్రిల్స్ డోర్ లాక్ పగులగొట్టి, బెడ్‌రూమ్‌లోని ఐరన్ బీరువాలో ఉంచిన సుమారు 6 తులాలకు పైగా బంగారు ఆభరణాలను చోరీ చేశారని తెలిపారు. ఈ విషయమై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. అన్ని కోణాలలో విచారణ నిర్వహిస్తూ, సీసీ కెమెరా ఫుటేజీలు, మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను త్వరలో గుర్తించి పట్టుకుంటామన్నారు. ఎవరైనా ఇతర ఊర్లకు వెళ్లే సమయంలో తమ విలువైన బంగారు ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో భద్రపరచడం గానీ లేదా తమ వెంట తీసుకెళ్లడం గానీ చేయాలని, పట్టణ ప్రజలను కోరారు. అలాగే, ఇంటికి తాళం వేసి బయట ప్రాంతాలకు వెళుతున్నట్లయితే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే, ఎల్ హెచ్ ఎం ఎస్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, అదనంగా, నైట్ బీట్ సిబ్బందిని కూడా ఆయా ఇళ్ల పరిసరాల్లో పర్యవేక్షణ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం వేసవి సెలవుల కారణంగా ప్రజల ప్రయాణాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, ఇళ్ల దొంగతనాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ గఫూర్ కోరారు.

జల దార జల హారతిలో మండలానికి

175 పనులు మంజూరు

- ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు

బుచ్చియ్యపేట, మే 15 (మనసు లో మాట): జల దార జల హారతి కార్యక్రమం లో మండలానికి 175 పనులు మంజూరు అయ్యాయని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు తెలిపారు. ఇందులో ఒక కోటి 19 లక్షల రూపాయల విలువైన 16 గొలుసుకట్టు చెరువు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఇందులో పెదపూడి, సీతయ్యపేట, తురకలపూడి, చిట్టియ్యపాలెం, పెద్దమదీనా, కేపీ కర్రహోరం, పి. భీమవరం, మంగళాపురం గ్రామాల్లోని చెరువులు. కాలువలు ఉన్నాయి. ఆదివారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేసి ఈ శంకుస్థాపనల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లుడుతూ మండలంలోని రైతులు ఈ జల దార జల హారతి కార్యక్రమ్యాన్ని సద్వినియోగం చేసుకొని చాలా వరకు సాగు నీటి సమస్యలను నివారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ నారాయణ, ఇరిగేషన్ ఏఇ సత్యనారాయణ దొర, కూటమి నాయకులు గేదేల సత్యనారాయణ, ఎంపీపీ నాగేశ్వరి, దాసు, ఎం వి వి సత్యనారాయణ, గోకివాడ కోటేశ్వరరావు, శ్రీరా మమూర్తి, గిరి, అప్పారావు, పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి జాతర సందర్భంగా

ఎడ్లబండ్ల పోటీలు

ఎస్. రాయవరం, మే17,(మనసులోమాట): మండలంలోని సైతారుపేట గ్రామంలో శ్రీఆంజనేయస్వామి వార్షిక ఉత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లాస్థాయి ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలునుండి వచ్చినవారు ఈపోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలను వీక్షించేందుకు సైతారుపేట సమీప గ్రామాలప్రజలు భారీసంఖ్యలో తరలివచ్చారు. జాతర సందర్భంగా నిర్వహించిన ఈ పోటీలలో విజేతలుకు నగదు పురస్కారంతో పాటు జ్ఞాపికలును అందచేసారు.ప్థమబహుమతిగా 15 వేలరూపాయలును వల్లంపూడికిచెందిన సిద్ధవినాయక టీంకుదక్కగా, ద్వితీయ బహుమతి చుక్కపల్లి ఎడ్లబండి కి 13 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు సింహాద్రి పురంకు అందచేసారు. ఈ కార్యక్రమం లో మాజీసర్పంచ్ రావి రమణ బాబు, మండల టిడిపి అధ్యక్షడు అమలకంటి అబద్ధం,ఎంపిటిసి సేనాపతి రాము, మాజీ సర్పంచ్ వీసం గోవిందు, స్థానిక నాయుకులు వీసం అప్పలస్వామి నాయుడు, కుంచాల అప్పారావు,రావిశసతీష్ తదితరులు పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి ఉత్సవాల్లోభాగంగా స్వామివారికి సామూహిక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్పీ దామోదర్

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 17 : చట్టాన్ని ఉల్లంఘించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ పేర్కొన్నారు. చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, పలు కేసుల్లో నిందితుడిగా అరెస్టయిన విజయనగరం శివాలయం వీధికి చెందిన బేత లల్లూ (23) అనే వ్యక్తిపై పి.డి.యాక్ట్ ప్రయోగించి, ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా అతడిని నిర్భందించి, విశాఖపట్నం కేంద్ర కారాగారానికి తరలించామని ఎస్పీ తెలిపారు. విజయనగరం పట్టణం శివాలయంవీధిలో ఉంటున్న నిందితుడు బేత లల్లూ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ, ఇతరులకు హాని కలిగించే విధంగా చిన్న చిన్న విషయాలకే గొడవలు పడుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, గంజాయి కేసులలో దొరికినట్లు పేర్కొన్నారు. 2023 సంవత్సరం నుండి బేత లల్లూపై గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినట్లుగా రెండు కేసులు, రాత్రి దొంగతనంకు పాల్పడినట్లుగా ఒక కేసు, సాధారణ దొంగతనాలకు పాల్పడినట్లుగా మూడు కేసులు, చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్లుగా ఒక కేసు, మొత్తం 7 కేసుల్లోను నిందితుడిగా అరెస్టు

అయ్యాడన్నారు. బేత లల్లూ ప్రవర్తన సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా అతడిపై పి.డి.యాక్ట్ అమలు చేయాలని కోరుతూ విజయనగరం 1వ పట్టణ పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని సిఫార్సు చేస్తూ జిల్లా కలెక్టరుకు ప్రతిపాదనలు పంపామన్నారు. నిందితుడు బేత లల్లూపై ఇప్పటికే విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో సస్పెక్ట్ షీటు ఉందని ఎస్పీ తెలిపారు. 1వ పట్టణ పోలీసుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి పరిశీలించి, నిందితుడి బేత లల్లూ ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా ఉందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి, నిందితుడును నిర్భందించి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించమని ఉత్తర్వులు జారీచేసారన్నారు. కావున నిందితుడిని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, చైన్ స్నాచింగ్స్, రోబరీ, గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణకు పాల్పడినా, భూదురాక్రమాలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. నిందితుల ప్రవర్తనను ఎప్పకప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీట్లు ప్రారంభించడం, పి.డి.యాక్టు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్భందిస్తామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో మెలగాలని, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని, నేర ప్రవృత్తిని విడనాడాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

ఆదివాసీలకు న్యాయం చేయాలని టీవీఎస్ ఎన్ రాజు డిమాండ్

రోలుగుంట మనసులో మాట మే 17. రోలుగుంట మండలంలోని కే. అడ్డసారం గ్రామానికి చెందిన ఆదివాసీలు తమ భూమి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.ఈ దీక్ష శిబిరాన్ని జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివీఎస్ ఎన్ రాజు సందర్శించి, ఆదివాసీలకు మద్దతు ప్రకటించారు. సమస్యను తక్షణం పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు.తహసీల్దార్ మాట్లాడుతూ, వెబ్‌ల్యాండ్ రికార్డులో డిజిటల్ సైన్ మార్పు తాను చేయలేదని, ఆ సమయంలో తాను కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటేషన్‌లో ఉన్నానని తెలిపారు. ఇన్‌చార్జ్‌గా ఉన్న డీటీ ఈ మార్పులు చేసినట్లు వివరించి, సమస్యను మళ్లీ యథావిధిగా సరిచేస్తామని హామీ ఇచ్చారు.అయితే ఈ

వ్యవహారం ఇప్పటికే జేసీ వద్ద పెండింగ్‌లో ఉన్న కేసు కాగా, జేసీ ఆదేశాలు లేకుండా మార్పులు ఎలా జరిగాయన్నదిపై పీవీఎస్ఎన్ రాజు ప్రశ్నించారు. సంబంధిత ఉద్యోగిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, రాయవరపు చంద్రశేఖర్ నకిలీ పత్రాలతో భూమిపై హక్కులు కలిగి ఉన్నట్లు చూపించారని, దీనిపై ఇప్పటికే యలమంచిలి తహసీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం గుర్తు చేశారు. జేసీ స్వయంగా స్థలానికి వచ్చి విచారణ చేసి, ఆదివాసీలు సాగు చేస్తున్నారని, చంద్రశేఖర్‌కు ఎటువంటి హక్కులు లేవని తేల్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేశారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేంత వరకు దీక్ష కొనసాగిస్తామని, టెంట్‌ను తొలగించబోమని ఆదివాసీలు స్పష్టం చేశారు. అనంతరం జిల్లా అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి న్యాయం చేయాలని ఆదివాసీ సంఘ నాయకులు పీవీఎస్ఎన్ రాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 53 మంది ఆదివాసీలు ఈ దీక్షలో పాల్గొన్నారు.

హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

-వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు ధ్వజం - పార్టీ ఐడీ కార్డుతో ప్రతి కార్యకర్తకు గుర్తింపు

- త్వరలో కమిటీల ఏర్పాటు - 25వ వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

విశాఖ సిటీ మే17 (మనసులో మాట).. ఇచ్చిన హామీలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని, అనతికాలంలోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె. రాజు ధ్వజమెత్తారు.సీతంపేట వెన్నెల ఫంక్షన్ హాల్‌లో 25వ వార్డు అధ్యక్షులు మువ్వల పోలరావు ఆధ్వర్యంలో జరిగిన వైసీపీ 25వ వార్డు నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కె.కె. రాజు మాట్లాడుతూ, "అమరావతి అభివృద్ధి పేరుతో వేలకోట్ల ప్రజాధనాన్ని కూటమి

ప్రభుత్వం లూటీ చేస్తోంది. రానున్న కాలంలో వైసీపీ క్యాడర్ నేరుగా జగన్ గారితో మమేకమయ్యే విధంగా పార్టీ కమిటీలను నిర్మిస్తాం. వైసీపీలో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుంది. పార్టీ ఐడీ కార్డుతో ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తాం" అని స్పష్టం చేశారు."వార్డులోని ప్రతి వైసీపీ కార్యకర్త కూటమి ప్రభుత్వ అవినీతిని ప్రజలకు వివరించాలి. రానున్న రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ జోన్-1 జి.వి. రవిరాజు, వై. సునీల్, కర్రి మురళీకృష్ణ రెడ్డి, దల్లి రామకృష్ణ రెడ్డి, భోగవల్లి గోవింద్, శ్రావణ్ కుమార్, నూకరాజు, మువ్వల సంతోష్, సారిపల్లి సంతోష్, గుదే రాజు, హరికృష్ణ, బోర గోవింద్, స్వర్ణపూడి సత్యనారాయణ, జోరీగల గణేష్, బొమ్మాలి రవి, అప్పలరాజు, నాగు, పవన్, జామి రాజు, అశోక్, రవీంద్ర, శివ, ఉమా, వీరమ్మ, మణి, పావని తదితర ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సీపట్నంలో రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సేవా సంస్థల సమావేశం

- సేవా సంస్థల బలోపేతానికి నెట్‌వర్క్ వ్యవస్థ అవసరం - భారత్ ఎన్జీవోస్ సీఈవో యువరాజ్

నర్సీపట్నం రూరల్, మే 17, (మనసులో మాట) : నర్సీపట్నం పట్టణంలోని శారదనగర్ రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో భారత్ ఎన్జీవోస్ ఆర్గనైజేషన్ మరియు విశాఖ సేవా సంఘాల సమైఖ్య సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సేవా సంస్థల సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. సమాజ సేవలో కీలకపాత్ర పోషిస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం, సంస్థల మధ్య సమన్వయం పెంపొందించడం, గ్రామీణ స్థాయిలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించడం లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా నుండి విచ్చేసిన భారత్ ఎన్జీవోస్ సీఈవో యువరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ సరైన మార్గదర్శకత్వం, ఆర్థిక వనరులు, ప్రభుత్వ మరియు కార్పొరేట్ సంస్థలతో అనుసంధానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న సంస్థలు మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, అవి ప్రజల్లోకి మరియు అధికారుల దృష్టికి పూర్తిస్థాయిలో వెళ్లడం లేదన్నారు. అందుకే అన్ని సంస్థలను ఒక నెట్‌వర్క్ కిందకు తీసుకువచ్చి బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థలు ఒంటరిగా పనిచేసే పరిస్థితి నుంచి బయటపడి సమిష్టిగా ముందుకు వస్తే ప్రభుత్వ పథకాలు, సిఎస్ఆర్ నిధులు, దాతృసంస్థల సహకారం సులభంగా పొందవచ్చని యువరాజ్ వివరించారు. నేటి పరిస్థితుల్లో సేవా సంస్థలు కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితం కాకుండా సంస్థ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, రికార్డుల నిర్వహణ, ప్రాజెక్ట్ రూపకల్పన వంటి అంశాల్లో కూడా అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెట్‌వర్క్ ద్వారా ఒక సంస్థ అనుభవాన్ని మరో సంస్థకు పంచుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరింత ప్రభావవంతమైన సేవలు అందించవచ్చని చెప్పారు. అలాగే సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చిన్న సంస్థలు సరైన గుర్తింపు లేక మూలకు చేరిపోతున్నాయని, అలాంటి సంస్థలను వెలుగులోకి తీసుకురావడం సమైఖ్య ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సేవా సంస్థలు కలిసికట్టుగా పనిచేస్తే విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో పెద్ద స్థాయిలో మార్పు తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు.

విశాఖ సేవా సంఘాల సమైఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అనేక స్వచ్ఛంద సంస్థలకు సరైన మార్గనిర్దేశం అందించేందుకు తరచూ శిక్షణా తరగతులు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రైతు సంఘాలు, వికలాంగుల సంక్షేమ సంస్థలు మరియు సేవా సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాజాభివృద్ధికి ఉపయోగపడే విధంగా నెట్‌వర్క్ వ్యవస్థను మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా స్నేహ సంస్థ ప్రతినిధి జీ.టీవీఎస్.ఆర్కే రాజు మాట్లాడుతూ, సేవా సంస్థలు పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగితే గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక మార్పు వేగవంతం అవుతుందని అన్నారు. సేవా కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజంలో బాధ్యతాయుతమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. లిఫ్ట్ సంస్థ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ, సేవా సంస్థలు తమ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా, సోషల్ మీడియా వినియోగం కూడా ఎంతో అవసరమని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు తమ సంస్థలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించి, భవిష్యత్తులో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమావేశం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛంద సేవా సంస్థల బలోపేతానికి కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి, రూరల్ యూత్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి. ఎస్ నూకరాజు, లిఫ్ట్ సంస్థ కార్యదర్శి సిహెచ్ వి ఎస్ ఆర్ ప్రసాద్. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లా, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

నూకాలమ్మ దేవస్థానానికి నాయుడు జ్యువెలర్స్ విరాళం

నర్సీపట్నం రూరల్, మే 17, (మనసులో మాట) : నర్సీపట్నం శ్రీ నూకాలమ్మ దేవస్థానానికి నాయుడు జ్యువెలర్స్ యాజమాన్యం రూ. 75 వేల విలువైన మైక్ సెట్, సౌండ్ బాక్సులను ఆదివారం విరాళంగా అందజేశారు. గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో ఈ సామగ్రిని ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీను కు అందజేశారు. ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు, ఉత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం ఈ ఆడియో పరికరాలను అందజేసినట్లు నాయుడు జువెలర్స్ యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు జ్యువెలర్స్ ప్రతినిధి రావాడ గోవింద్, ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీను, లంక ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నాము

- ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు

రావికమతం మే 17 (మనసులో మాట).. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. జల ధార- జల హారతి , నీటిపారుదల శాఖ ఆపరేషన్ అండ్ మెయింటెన్స్ నిధుల నుంచి మండలానికి మంజూరైన వివిధ సాగునీటి వనరుల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లపాటు సాగినట్టు రంగాన్ని పట్టించుకోలేదన్నారు. దీంతో సాగునీటి కాలువలు చెరువులు, రిజర్వాయర్లు నీటి సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. ఫలితంగా వ్యవసాయరంగం చతికల పడిందని ఆవేదన వ్యక్తం చేశారు . తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాగునీటి వనరుల పూడికతీత, కాలువలకు సిమెంట్ లైనింగ్, చెక్ డాములు నిర్మాణం తదితర పనులు వేగవంతం చేయాలని నిర్ణయించిందన్నారు దీనిలో భాగంగా రావికమతం మండలంలో కొత్తకోట ముంతమామిడి కట్టు, మేడివాడ పెద్ద చెరువు, గర్నికం కోమటి చెరువు , రావికమతం పెద్దిరాజు చెరువు, గుమ్మలపాడు అప్పలరాజు చెరువు, కెబిపి అగ్రహారం గొర్ల చెరువు, కళ్యాణపు రిజర్వాయర్ కాలువలు పూడిక తీత, పనులకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు . వంద రోజుల్లో ఈ పనులు పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికి సాగు బొమ్మలకు సమృద్ధిగా నీరు అందించాలని లక్ష్యంగా తీసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోమటి శంకర్రావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు మాజీ ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కడుతుల గ్రామ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- చూపిన జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

పెదబయలు మే 17 మనసులో మాట : ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు గ్రామపంచాయతీ పరిధిలోని అతిపెద్ద గ్రామమైన కడుతులలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర ఆదివారం శాశ్వత పరిష్కారం చూపారు. గతంలోని జిల్లా పరిషత్ నుంచి ఐదు లక్షలు, జల్ జీవన్ మిషన్ నుంచి రూ. 6 లక్షలు, ప్రత్యేక నిధుల నుంచి రూ.18 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగింది. కానీ అది సక్రమంగా పనిచేయకపోవడంతో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి . ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లా పరిషత్ నుంచి మరో చేతి పంపును కూడా మంజూరు చేసి ఏర్పాటు చేశారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులంతా జడ్పీ చైర్పర్సన్ సుభద్ర దృష్టికి తీసుకువెళ్లారు. తాగేటి కోసం సుమారు కిలోమీటర్ దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని వారి ఆమెకు విన్నవించారు. వెంటనే ఆమె స్పందించి ఆదివారం ఆ గ్రామంలో పర్యటించి గ్రామీణ తాగునీటి శాఖ, విద్యుత్ శాఖ, గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వారందరినీ సమన్వయం చేసి నాలుగైదు రోజుల్లో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో ప్రతి వీధికి, ప్రతి ఇంటికి తాగునీరు వెళ్లే బాధ్యతను తాను తీసుకుంటానని చెప్పారు. కెపాసిటీ పెంపు కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు విద్యుత్ అధికారులతోనూ తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామీణ తాగునీటి శాఖతో సమన్వయం చేసే సమస్యను పరిష్కరించారు. భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

చేతి పంపుతో తాత్కాలిక ఉపశమనం..

తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో తాత్కాలికంగా అక్కడ చేతు పంపు ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చెప్పారు వాటర్ ట్యాంకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేవరకు చేతి పంపుతారా వచ్చి నీటిని తాగునీరుగా ఉపయోగించాలని చైర్పర్సన్ సుభద్ర గ్రామస్తులకు సూచించారు.

గెమ్మిలి సుభాష్ కుటుంబాన్ని పరామర్శించిన సుభద్ర..

గీతం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ కడుతుల గ్రామానికి చెందిన గెమ్మిలి సుభాష్ మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని జడ్పీ చైర్పర్సన్ లిసుభద్ర లి పరామర్శించారు. కొత్త పెన్షన్ వచ్చిన వెంటనే పింఛన్ మంజూరయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనం తిరుపతి , ఎంపిటిసి కమల , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు , జెవివిఎన్ మూర్తి , మాజీ ఉపసర్పంచ్ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి టాపర్లకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఘన సత్కారం!

- రూ. 4 వేల నగదు ప్రోత్సాహకం, మెడల్, ప్రశంసా పత్రాల అందజేత

- విద్యార్థుల్లో భరోసా నింపిన నెల్లిమర్ల శాసనసభ్యురాలు

నెల్లిమర్ల,మే 17: మనసులో మాట.. పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఘనంగా సత్కరించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసా పత్రం, మెడల్ అందించి, దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉన్నత చదువుల వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులకు ఆమె మరింత భరోసా కల్పించారు. ఆదివారం భోగాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలోకి వచ్చే పూసపాటిరేగ, భోగాపురం, నెల్లిమర్ల, డెంకాడ మండలాలకు చెందిన టాపర్లకు ఎమ్మెల్యే మాధవి స్వహస్తాలతో ఈ ప్రోత్సాహకాలను అందజేశారు. పంచాయతీకి ఇద్దరు విద్యార్థుల చొప్పున ఎంపిక పూసపాటిరేగ మండలంలోని 28 పంచాయతీలను ప్రాతిపదికగా తీసుకుని, ప్రతి పంచాయతీ నుంచి అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థుల చొప్పున ఎంపిక చేశారు. విజేతలుగా నిలిచిన ప్రతి విద్యార్థికి రూ. 4 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే లోకం నాగ మాధవిల చిత్రాలతో కూడిన ప్రత్యేక ప్రశంసా పత్రం జ్ఞాపిక (మెడల్) దుశ్శాలువ సత్కారం చేశారు. నియోజకవర్గంలోని యువతలో ఆత్మస్థైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపేందుకు జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తోంది. పదో తరగతి విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఈ నగదు పురస్కారాలను అందజేయడం విశేషం.

రాజకీయ ప్రముఖుల సమక్షంలో..

జనసేన పార్టీ ప్రముఖ నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో జనసేననాయకులు, కొవ్వాడ అగ్రహారం మాజీ సర్పంచి కోట్ల రఘు, జమరాజు, బాసి దుర్గలతో పాటు వివిధ పంచాయతీలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి, జనసేన పార్టీకి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

అట్టహాసంగా సాగిన కళాబృందాల ప్రదర్శనను జెండాపై ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ

పాడేరురూరల్ మే : 17 మనసులో మాట.. స్థానిక శ్రీ మోదకొండమ్మ అమ్మవారి రాష్ట్ర గిరిజన జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఐటీడీఏ ఐటీడీ ఏ కార్యాలయం నుండి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వరకు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆదివారం ఆకట్టుకున్నాయి. వివిధ జిల్లాల నుండి తరలివచ్చియి. అందులో సీతంపేట నుండి సవర డాన్స్, పార్వతీపురం జిల్లా నుండి కొమ్ముకోయ, రంపచోడవరం నుండి కొమ్ము డాన్స్, పాడేరు దింసా డాన్స్, కోయ డాన్స్, చింతూరు నుండి కొమ్ము కోయ డాన్స్ లు వైవిధ్యభరితమైన కళాబృందాలు తమ అద్భుత ప్రదర్శనలతో పాడేరు పురవీధుల్లో కోలాహలాన్ని నింపాయి. సాంప్రదాయ నృత్యాలు, వాయిద్యాలు, మరియు వివిధ రకాల కళారూపాలతో సాగిన ఈ శోభాయాత్ర ఐటీడీఏ కార్యాలయం వద్ద ప్రారంభమై అట్టహాసంగా ముందుకు సాగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకుంది.

ఈ ప్రదర్శనను చూసేందుకు స్థానిక ప్రజలు, గిరిజనులు మరియు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి నామస్మరణలు, కళాకారుల జైత్రయాత్రతో పాడేరు పట్టణమంతా పండగ వాతావరణం సంతరించుకుంది.

ఈ కలబందల ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు గిడ్డి ఈశ్వరి, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పివిటిజి)ఏం. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కాఫీ బోర్డు బొంజి బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు కాలా బృందాలు పాల్గొన్నారు.

కౌలు రైతులు కష్టనష్టాలు తెలుసుకున్న రాష్ట్ర కన్వీనర్

పాలకొండ,మే17,మనసులోమాట: రాష్ట్ర కౌలు రైతుల కన్వీనర్ జి. వి.నగరాయులు పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం పాలకొండ మండలం ఓని గ్రామం, స్థానిక మేదర వీధి లను సందర్శించడం జరిగింది. అక్కడ రైతులకు భారతీయ జనతా పార్టీ కౌలు రైతులు యొక్క కష్టనష్టాల కోసం మాట్లాడ్డం జరిగింది. కిసాన్ క్రెడిట్ కార్డ్ ఏ విధంగా తీసుకోవాలి, తీసుకోవడం వల్ల వచ్చే ఉపయోగాలు ఈ క్రాప్ నమోదు చేసుకోవటం పని దినాలు 100 నుండి 125 పెంచడం. రోజువారి వేతనాన్ని 250 నుంచి 307 రూపాయలకు మార్చడం. తద్వారా రైతులకు, రైతు శ్రామికులకు స్థిరమైన ఆదాయాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. 18 వ వార్డు పాలకొండ పట్టణం మేదర వీధి లో ఉన్నటువంటి చేతివృత్తులు శ్రామికులను కలిసి వారి సాధక బాధకాలను తెలుసుకొని భారతీయ జనతా పార్టీ వారి కోసం చేస్తున్నటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. వారంతా కూడా సహృదయంతో భారతీయ జనతా పార్టీ యొక్క మద్దతుని తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి బాధ్యత ఇచ్చినటువంటి భారతీయ జనతా పార్టీకి, రాష్ట్ర కార్యవర్గానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ గేదెల అనిల్, జిల్లా కౌలు రైతు కన్వీనర్ కోడి వాసుదేవ నాయుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ గార రమణమ్మ , రాష్ట్ర కిసాన్ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రేవల్ల లక్ష్మణరావు, పాలకొండ పట్టణ అధ్యక్షులు ముంజేటిఉమామహేశ్వరరావు , సీనియర్ నాయకులు వి.వి.ఎన్. మూర్తి (పెదబాబు), కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కిమిడి సాయి, జనరల్ సెక్రెటరీ అలజంగి అచ్చుత్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది

గంట్యాడ, మే 17 (మనసులో మాట): జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి గంట్యాడ గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిపై రహదారి భద్రతలో భాగంగా వాహనదారులకు గంట్యాడ ఎస్ ఐ డి.సాయికృష్ణ పలు విషయాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా గంట్యాడ ఎస్ ఐ సాయి కృష్ణ సూచించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడపరాదని, మద్యం సేవించి వాహనం నడిపే వారికి జైలు శిక్షతోపాటు అపరాధ రుసుము విధించడం జరుగుతుందన్నారు. వాహనదారులు రహదారి భద్రతా సూత్రాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిమిత వేగంతో మాత్రమే ప్రయాణించాలని, వాహనాల నడుపుతూ సెల్ ఫోన్ లో మాట్లాడడం ప్రమాదకరమని గంట్యాడ ఎస్ఐ సాయి కృష్ణ తెలియజేశారు. కార్యక్రమంలో గంట్యాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ బాధితులకు సంఘీభావంగా

క్యాండిల్ ర్యాలీ

- డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం మనసులో మాట , మే17 : హెచ్ఐవీ/ఎయిడ్స్ బాధితుల స్మారకార్థం మరియు వారి పట్ల సంఘీభావాన్ని చాటుతూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి కలెక్టరేట్ ప్రాంగణం వరకు ఆదివారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మేము గుర్తుంచుకుంటాం, మేము అవగాహనతో ముందుకెళ్తాం, మేము చర్య తీసుకుంటాం అనే నినాదంతో కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మే నెల మూడవ ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం గా పాటిస్తారని, ఎయిడ్స్ వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళు లర్పించడం, ప్రస్తుతం హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి మద్దతు తెలియజేయడం, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అలాగే సమాజంలో ఎయిడ్స్ బాధితులపై ఉన్న వివక్షను తొలగించడం, వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరియు మెరుగైన వైద్య సేవలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎసిఎస్,దిశ జిల్లా సిబ్బంది జె. సంతోష్ కుమార్, కోటి, నేత్ర వైద్య అధికారి జె. నాగేష్ రెడ్డి, ఏ.ఆర్.టి, ఐసిటిసి, డిఎస్ఆర్ సిబ్బంది, వైడిఓ ఎన్జీఓ, సి ఎస్.సి సిబ్బంది, లింక్ వర్కర్స్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,ఎన్జీఓ లు పాల్గొన్నారు.

తాళాలు వేసి ఉన్న ఇంట్లో

దొంగలు చోరీ

- బంగారం వెండి నగదు అపహరణ
- సంఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు క్లూస్ టీమ్

పలాస, మే 17 మనసులో మాట.. తాళాలు వేసి ఉన్న ఇంటిలో దొంగలు చోరీకి పాల్పడి వెండి ఆభరణాలతోపాటు నగదును దోచుకెళ్లిన ఘటన పలాసలో చోటుచేసుకుంది. పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ రోటరీనగర్ లోగల ఆర్.డబ్ల్యు.యస్ డిపార్ట్మెంట్ లో డి.ఈ గా విధులునిర్వహిస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో శనివారం రాత్రి దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.వేసవి సెలవులు కావడంతో కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి సొంత ఊరికి వెళ్లిన నేపథ్యంలో తాళం వేసిఉన్న ఇంటిని దొంగలు టార్గెట్ చేసినట్లు తెలుస్తుండగా,బంగారు ఆభరణాలను తనతోపాటు తీసుకెళ్లినట్లు చెపుతున్న బాధితురాలు బీరువా తాళాలు పగలగొట్టి సుమారు 25 తులాల వెండి ఆభరణాలతోపాటు,సుమారు 50 వేల రూపాయల నగదును దొంగలు దోచుకెళ్లినట్లు ఆమె చెపుతున్నారు. కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ ఎస్ ఐ నరసింహమూర్తి పోలీసులు వేలిముద్రల సేకరణతోపాటు సి.సి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు చెపుతున్నారు.

పెంచిన పెట్రోలు ధరలు వెంటనే తగ్గించాలి

తాసిల్దార్ కు నేడు మెమోరాండం ఇవ్వడానికి నియోజకవర్గం పార్టీ శ్రేణులు తరలి రావాలి

మాజీ శాసన సభ్యులు శంబంగి

బొబ్బిలి, మే 17(మనసులో మాట): కూటమి ప్రభుత్వంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ. బొబ్బిలి వైఎస్ఆర్సిపి పార్టీ క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి బొబ్బిలి తాసిల్దార్ వారికి మెమొరండం ఇచ్చే కార్యక్రమానికి. నేడు అనగా సోమవారం 18-05-026 ఉదయం 9:00.గంటలకు. బొబ్బిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు ప్రెసిడెంట్లు కౌన్సిలర్లు ఇన్చార్జిలు పార్టీ వివిధ హోదాలో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు. అందరూ కూడా పెద్ద ఎత్తున బొబ్బిలి వైఎస్ఆర్సిపి పార్టీ క్యాంప్ కార్యాలయానికి చేరుకోవాల్సిందిగా, వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ శాసనసభ్యులు బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ శంబంగి వెంకట చిన్నప్పల నాయుడు కోరారు.

పనికి... ఒక రేటు-.. సబ్ రిజిస్టర్ ఆఫీస్ తిరే వేరు... కలక్షన్ రూటే సపరేట్... దస్తలేఖర్ల...దందా హావా..

సబ్ రిజిస్టర్ ఆఫీస్ అవినీతి కలెక్షన్ సెంటర్... ఫీజు కంటే ముడుపులే అధికం...

రిజిస్ట్రేషన్ కార్యాలయమా..? అవినీతి కలెక్షన్ సెంటరా..!

- "ఫీజు" కంటే "ముడుపులే" ఎక్కువ.. కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుపై ఆరోపణల వెల్లువా..
- గ్రామకంఠం నుంచి పెళ్లి సర్టిఫికెట్ వరకు రేట్ల జాబితా
- సర్వే నెంబర్లకు స్పెషల్ ప్యాకేజీలు.. చిన్న భూములకే భారీ డిమాండ్లు..!
- "డబ్బు ఇస్తేనే ఫైల్ కదులుతుంది" అంటూ బాధితుల ఆవేదన..!
- ఏసిబి భయంతో మధ్యవర్తుల ఎంట్రీ.. కార్యాలయం బయటే బేరసారాల బహిరంగ దందా..!



పలాస, మే 17 మనసులో మాట.. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయండ ఇప్పుడు అవినీతికి అడ్డాగా మారిందా..? "పత్రాలు కాదుడ పైసాలే ప్రధాన అర్హత" అన్నట్టుగా కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పనికి ఒక రేటు సబ్ రిజిస్టర్ ఆఫీస్ తిరే వేరు కలెక్షన్ రూటే సపరేట్ దస్తలేఖర్ల దందా హావా సబ్ రిజిస్టర్ ఆఫీస్ అవినీతి కలెక్షన్ సెంటర్ ఫీజు కంటే ముడుపులే అధికం భూముల రిజిస్ట్రేషన్ నుంచి గ్రామకంఠం ధృవపత్రాలు, మ్యారేజ్ సర్టిఫికెట్ల వరకు ప్రతి పనికీ ఫిక్స్డ్ రేట్లు అమలవుతున్నాయనే ప్రచారం స్థానికంగా సంచలనం రేపుతోంది. కార్యాలయంలో అధికారిక ఫీజులు ఒకటైతేడ "అనధికార వసూళ్లు" మరోటిగా మారిపోయాయని ప్రజలు మండిపడుతున్నారు.

సామాన్య ప్రజలు తమ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వెళ్తేడ ముందు పత్రాలు పరిశీలించడం కంటే "ఎంత ఇస్తారు?" అన్నదే మొదటి ప్రశ్నగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామకంఠం సర్వే నెంబర్ల వ్యవహారంలో ఒక్కో సర్వేకు ₹10 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "డబ్బు లేకపోతే ఫైల్ కదలదుడ నెలల తరబడి తిప్పుతారు" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తమ అవసరాల కోసం చిన్న చిన్న భూములను రిజిస్టర్ చేయించుకోవాలన్నా భారీ మొత్తాలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వినిపిస్తున్నాయి. 10 సెంట్లలోపు భూమి రిజిస్ట్రేషన్‌కే ₹50 వేల వరకు నగదు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అధికారిక రుసుములు చెల్లించినా సరిపోదనిడ అదనంగా "సెటిల్‌మెంట్" చేయకపోతే ఫైళ్లు పెండింగ్‌లో పడేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గ్రామకంఠం సర్టిఫికెట్ల విషయంలోనూ పరిస్థితి దారుణంగానే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే గ్రామకంఠం సర్టిఫికెట్ ఉంటే ₹10 వేల వరకుడ లేకపోతే ₹25 వేల వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రికార్డుల పరిశీలన, ధృవీకరణ పేరుతో ప్రజలను రోజుల తరబడి తిప్పుతూనే చివరకు మధ్యవర్తుల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.

ఇంతటితో ఆగకుండా హిందూ మ్యారేజ్ సర్టిఫికెట్ వంటి సాధారణ సేవలకు కూడా భారీగా ముడుపులు ఇవ్వాల్సి వస్తోందని కొత్త జంటలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. "డబ్బు ఇస్తే ఒక రోజులో పనిడ లేదంటే ఫైల్ కనిపించదు" అన్న వాతావరణం కార్యాలయంలో నెలకొన్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. వివాహ నమోదు వంటి సున్నితమైన అంశాల్లో కూడా అవినీతి కోరలు చాస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇటీవల అవినీతి నిరోధక శాఖ ఎప్పుడైనా దాడులు చేసే అవకాశముందన్న ప్రచారం నేపథ్యంలో అధికారులు నేరుగా డబ్బులు తీసుకోవడం తగ్గించిడ మధ్యవర్తుల ద్వారా వసూళ్లు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. కార్యాలయం బయటే కొందరు వ్యక్తులు "పని త్వరగా చేసిపెడతాం" అంటూ బేరాలు కుదుర్చుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో అసలు అధికారులే ఎవరు..? మధ్యవర్తులే ఎవరు..? అన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. గతంలో ఇదే కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ దాడులు జరిగినప్పటికీడ తర్వాత ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు ఉన్నాయి. అదే ఇప్పుడు అవినీతి ముఠాలకు మరింత ధైర్యం ఇచ్చిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. "ఒక్కసారి పట్టుబడ్డా ఏమవుతుంది..? మళ్లీ అదే దందా కొనసాగుతుంది" అన్న ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారం కేవలం ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమే కాకుండాడ ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీగా గండికొడుతోందని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా దెబ్బతింటోందనిడ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తూ లక్షల రూపాయలు అక్రమంగా దోచుకుంటున్న ఈ వ్యవస్థపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టిడ మధ్యవర్తులు, సిబ్బంది, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ప్రభుత్వ కార్యాలయాలన్నీ అవినీతి కేంద్రాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రమాదవశాత్తు రైలులోంచి జారిపడి ఒడిశా మహిళ దుర్మరణం

గజపతినగరం మే 17 తేదీ (మనసులో మాట): రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కిందపడి ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన గజపతినగరం మండలం దావాలాపేట గ్రామ సమీపంలో వెలుగుచూసింది. మృతదేహం వద్ద లభించిన ఆధారాలతో ఆమెను ఒడిశా రాష్ట్రానికి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. విజయనగరం జి.ఆర్.పి ఎస్.ఐ వి. బాలాజీ రావు తెలిపిన వివరాల ప్రకారం..ఒడిశా రాష్ట్రం, కలహండి జిల్లా, గోలముండ పోలీసు స్టేషన్ పరిధిలోని ముఖానందపూర్ గ్రామానికి చెందిన గంజానంద్ బాగ్ భార్య మమతా తాండ్ అలియాస్ మమతా బాగ్ (37) ఈ నెల 14వ తేదీన జునాగఢ్ నుంచి భువనేశ్వర్ వెళ్లేందుకు జునాగఢ్ రైలు ఎక్కారు. అయితే మార్గమధ్యలో గజపతినగరం మండలం దావాలాపేట గ్రామ పరిధిలోని మహంకాళి అమ్మ లెవల్ క్రాసింగ్ (గ్రాజ) గేట్ సమీపానికి వచ్చేసరికి ఆమె ప్రమాదవశాత్తు రైలులో నుంచి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఆదివారం ఉదయం సమాచారం అందుకున్న విజయనగరం జి.ఆర్.పి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం వద్ద లభ్యమైన ఆధారాల ద్వారా మృతురాలి వివరాలను గుర్తించి, వెంటనే ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్.ఐ వి. బాలాజీ రావు వెల్లడించారు.